


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను


విశాఖపట్నం, బుధవారం 06-07-2022 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 247 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# విద్యపై వ్యయం భవిష్యత్తుకు పెట్టుబడి

**రూ.931.02 కోట్లతో.. జగనన్న విద్యాకానుక**

**కర్నూలు జిల్లా ఆదోనిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లాంఛనంగా జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ**

**వరుసగా మూడో ఏడాది ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్ల పిల్లలకు అందజేత**

**బడులు తెరిచిన తొలిరోజు నుంచే విద్యార్థులకు కిట్లు**

**1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 47,40,421 మందికి లబ్ధి**






అమరావతి (విజయభాను న్యూస్) : వేసవి సెలవుల అనంతరం 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి స్కూళ్లు ప్రారంభమైన తొలిరోజు జూలై 5న సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా వరుసగా మూడో ఏడాది కూడా జగనన్న విద్యాకానుక (జేవీకే) స్టూడెంట్ కిట్లను పంపిణీ చేసింది. కర్నూలు జిల్లా ఆదోనిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వీటి పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న 47,40,421 మంది విద్యార్థులకు ఇవి అందనున్నాయి. ఇందుకోసం రూ.931.02 కోట్లను ప్రభుత్వం వ్యయం చేస్తోంది.

**విద్యపై వ్యయం భవిష్యత్తుకు పెట్టుబడి**

విద్యపై పెట్టే వ్యయం విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి అనే మహోన్నత ఆశయంతో సీఎం జగన్ ఏటా విద్యారంగానికి బడ్జెట్‌లో రూ.వేల కోట్లు కేటాయిస్తున్నారు. విద్యార్థుల అభ్యసనానికి అవసరమైన అన్ని వనరులను ప్రభుత్వం సమకూరుస్తోంది. ఇందులో భాగంగా.. జగనన్న విద్యాకానుక కింద బడులు తెరిచిన తొలిరోజే ప్రతి విద్యార్థికీ ఉచితంగా 3 జతల యూనిఫాం క్లాత్ (కుట్టుకూలితో సహా), ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు, బై లింగ్వల్ (తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ఉండే) పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్‌తో పాటు అదనంగా ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు-తెలుగు డిక్షనరీని ప్రభుత్వం అందిస్తుంది. గతంలో అందుకోని వారు, ప్రస్తుతం కొత్తగా చేరిన వారికి మాత్రమే ఈ డిక్షనరీలను ఇస్తారు. బోధనా కార్యక్రమాలకు ఇబ్బంది కలగకుండా ఈ నెల 5 నుంచి నెలాఖరు వరకు కిట్లను అందజేస్తారు.

**మూడేళ్లలో జేవీకే కింద రూ.2,368.33 కోట్లు వ్యయం**

జగనన్న విద్యాకానుక కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లలో రూ.2,368.33 కోట్లు వెచ్చించింది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి రూ.931.02 కోట్లు వెచ్చిస్తోంది. ఒక్కో కిట్ విలువ దాదాపు రూ.రెండువేలు. అమ్మఒడి, జగనన్న గోరుముద్ద వంటి పథకాలు తెలిసినవే. వీటన్నింటి ఫలితంగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల చేరికలు ఏటా పెరుగుతున్నాయి. పలుచోట్ల 'సీట్లు లేవు' అన్న బోర్డులు పెట్టే పరిస్థితి కూడా ఏర్పడుతోంది. నిజానికి.. గత ప్రభుత్వంలో స్కూళ్లు తెరిచి 6-7 నెలలు అయినప్పటికీ యూనిఫార్మ్‌ల సంగతి దేవుడెరుగు, కనీసం పాఠ్యపుస్తకాలు కూడా అందించలేని దుస్థితి. ఇక ఇతర వస్తువుల ఊసేలేదు. ఈ పరిస్థితిని సమూలంగా మారుస్తూ సీఎం జగన్ పాఠశాలలు తెరిచిన రోజు నుండే జగనన్న విద్యా కానుక కిట్ అందిస్తున్నారు.

**విద్యాకానుకలో నాణ్యతకు పెద్దపీట**

వస్తువుల నాణ్యతలో రాజీలేకుండా బ్రాండెడ్ వస్తువులనే పంపిణీ చేయించేలా ముఖ్యమంత్రి

తరువాయి 2లో..

## ఏపీలో 2018 గ్రూప్- 1 తుది ఫలితాలు విడుదల

**త్వరలో గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్ : గౌతమ్ సవాంగ్**



విజయవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లో 2018 గ్రూప్-1 ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్వ్యూల్లో ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ విజయవాడలో వెల్లడించారు. ఫలితాలను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. 2018లో 167 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నియమాక ప్రక్రియ చేపట్టింది. గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన వారిలో 67 మంది మహిళలు, 96 మంది పురుషులు ఉన్నారని గౌతమ్ సవాంగ్ తెలిపారు. వివిధ కారణాలతో నాలుగు పోస్టులు భర్తీ చేయలేదని చెప్పారు. డిప్యూటీ కలెక్టర్ పోస్టుల్లో తూర్పుగోదావరి జిల్లా పిఠాపురానికి చెందిన రాణి సుస్మిత టాప్ 1లో నిలిచారని వెల్లడించారు. టాప్ 2లో వైఎస్సార్‌జిల్లా

తరువాయి 2లో..

## 2024 ఎన్నికల్లో 175 సీట్లు

# గెలుపే వైకాపా లక్ష్యం

- చంద్రబాబు గంజాయి తోటలో తురుపు మొక్క రాధాక్రిష్ణ
- తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్దే జాతకం రఘురామ క్రిష్ణంరాజుది
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 2024 లో 175 స్థానాల్లోనూ వైఎస్సార్సీపీ గెలుపొందాలంటే అనుబంధ విభాగాల పాత్ర కీలకమని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వివిధ అనుబంధ విభాగాలకు చెందిన అధ్యక్షులతో సమావేశం నిర్వహించి వారికి దిశానిర్దేశం చేసారు. ట్విట్టర్ వేదికగా మంగళవారం మరిన్ని అంశాలపై స్పందించారు ఈ నెల 8, 9 తేదీల్లో గుంటూరు లో జరగనున్న రాష్ట్ర స్థాయి ప్లీనరీ సమావేశాలను పెద్ద ఎత్తున విజయవంతం చేసే దిశగా వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు కృషి చేయాలని తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మరో సమావేశంలో విజయసాయి రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబు గంజాయి తోటలో తురుపు మొక్క రాధాకృష్ణగా అభివర్ణించారు. ఆయన బాధ పగవాడికి కూడా రాకూడదని, ఒక సీనియర్ నాయకుని బాధంటూ తనలోని విషాన్ని పీఎంఓపై

తరువాయి 2లో..

## అగ్నివీరుల కోసం విశాఖలో ఎంపికలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల అభ్యర్థులతో సహా యానాం వారి కోసం ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ విశాఖలో ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లా, అనకాపల్లి, కోనసీమ, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల అభ్యర్థులకు విశాఖలో ఎంపికలు నిర్వహిస్తున్నట్టు రక్షణ శాఖ తెలిపింది. ఆగస్టు 14 నుంచి 31 వరకు విశాఖలోని

తరువాయి 4లో..






# స్మార్ట్ సిటీ ప్రాజెక్టులలో జివిఎంసి స్కూళ్ళు అభివృద్ధి

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జాయింట్ సెక్రెటరీ మిషన్ డైరెక్టర్ (స్మార్ట్ సిటీ మిషన్), కునాల్ కుమార్, ఐఏఎస్ గారి ఆద్వర్యం లో, CITIIS ప్రాజెక్టు యొక్క సమీక్ష సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సమీక్షలో గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ తో పాటుగా, 11 స్మార్ట్ సిటీస్ పాల్గొనటం జరిగినది. ఇందులో భాగంగా, జివిఎంసి కమిషనర్ శ్రీ జి. లక్ష్మీశ, ఐఏఎస్ మాట్లాడుతూ, CITIIS ప్రాజెక్టులో భాగంగా 40 మున్సిపల్ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇప్పటికే జివిఎంసి ప్రాధమిక పాఠశాల, హెచ్. బి. కాలనీ పనులను ప్రారంభించటం జరిగినదన్నారు. మరియు 10 పాఠశాల అభివృద్ధి పనులకు సంబందించిన టెండర్స్ కార్యక్రమం పూర్తి అయినదన్నారు. త్వరలో పనులను ప్రారంభిస్తామన్నారు.

అలాగే మిగిలిన పాఠశాలలకు సంబందించిన టెండర్స్ ను త్వరలోనే విడుదల చేస్తున్నట్లుగా మిషన్ డైరెక్టర్ కు కమిషనర్ తెలియజేశారు. ఈ సమీక్షలో ప్రధాన ఇంజినీరు పి. రవి కృష్ణ రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. సుధాకర్, స్మార్ట్ సిటీ మేనేజర్ జి. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పై వాహనములు అడ్డదిడ్డంగా అపితే చర్యలు తప్పవు

**- పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు**



పరవాడ : ఇ.మర్రిపాలెం జంక్షన్ నుండి మారేడిపూడి జంక్షన్ వరుకు ఉన్న నేషనల్ హైవే-16పైన రోడ్డుకు అనుకొనీ ఉన్నమెకానిక్ షాపులుకుట్రాన్స్ పోర్ట్ అపీసులు వారికి మరియు ఇతర హెూటల్స్ దుకాణములు నడుపుతున్న యాజమానులకు పరవాడ పోలీసులు వారు మాట్లడుతూ నేషనల్ హైవే -16రోడ్డుపైన ఎక్కువుగా అపి ఉన్న వాహనములు వలన రోడ్డు ప్రమాదములు జరుగుతున్నందున మరియు ట్రాపిక్ అంతరాయం కలుగుతున్నందున ఇకపై రోడ్డు పైన అడ్డదిడ్డంగా అపినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు తెలిపారు

# వారంలో నిర్ణయించిన లక్ష్యాలు మరింత పెంచాలి

**జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్**



శ్రీకాకుళం : వారంలో నిర్ణయించిన లక్ష్యాలు మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం గృహ నిర్మాణాల పురోగతి పై ఇఇ, డిఇ, ఎఇ లతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న నవరత్నాలలో భాగంగా గృహ నిర్మాణాలపై లబ్ధిదారులను అవగాహన పరచి గృహ నిర్మాణాలు వేగం పెంచాలన్నారు. వారంలో నిర్ణయించిన లక్ష్యాలను అధికమించాలని ఆదేశించారు. సచివాలయంలో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సహాయం తీసుకోవాలని చెప్పారు. నిర్ణయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డ్కెరెక్టర్ యన్. గణపతిరావు, ఇఇ, డిఇ, ఎఇలు పాల్గొన్నారు.

# జివిఎంసిలో రక్తదాన శిబిరం ప్రారంబించిన కమిషనర్

***- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ***





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటి, రోటరీ క్లబ్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంగళవారం జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరం ప్రత్యేకించి జివిఎంసి అధికారులు, ఉద్యో గులు, సచివాలయ సిబ్బంది, స్టుడెంట్లు రక్తాన్ని దానం చేయుట కొరకు ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ శిబిరంలో మొదటగా కమిషనర్ రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం జివిఎంసి నందు ఏర్పాటు చేసినందుకు, రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్ ఆర్గనైజేషన్ వారికి కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ఎవరైనా ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే మంచిదన్నారు. రక్తదానం జీవనదానమని, ఒక బాటిల్ రక్త దానం చేస్తే ఒక జీవితాన్ని నిలబెట్టేవారమవుతామన్నారు. ఈ శిబిరంలో అందరూ పాల్గొని, రక్తదానం చేయడం ఒక మంచి పరిణామమన్నారు. ఒక్కసారి రక్తదానమిస్తే మరలా మనలో కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందన్నారు. ఇది ఆరోగ్యానికి చాలల దోహదపడుతుందన్నారు. ఇలా రక్తదానం తరచూ చేయడం వలన కొన్ని జీవితాలను కాపాడేవారం ఆవుతామన్నారు. ఈ రోజు జివిఎంసి నందు అధికారులు, ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, స్టుడెంట్లు రక్తదానం చేశారన్నారు. రోటరీ క్లబ్ వారు 90యూనిట్లు, రెడ్ క్రాస్ సొసైటీ వారు 82 యూనిట్లు, మొత్తం 172 యూనిట్ల రక్తాన్ని ఈ శిబిరంలో సేకరించడమైనదన్నారు. అనంతరం, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శివనాగేంద్ర రెడ్డి, రోటరీ క్లబ్ చైర్మన్ కె. రాజు మాట్లాడుతూ ఇటువంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పించడమైనదన్నారు. రక్త దానం ప్రాణదానంతో సమానమన్నారు. ఈ రోజు జివిఎంసిలో ఈ శిబిరం ఏర్పాటుకు సహకరించిన జివిఎంసి కమిషనర్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ శిబిరాన్ని జివిఎంసిలో ఉద్యోగులకు ఏర్పాటు చేయాలని సూచించిన డిప్యుటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు ఈ శిబిరంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ శిబిరంలో జివిఎంసి అధికారులు, పలు డాక్టర్లు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాయ్యు విజ్ఞాన సదస్సు పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ పై అవగాహన



శ్రీకాకుళం : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తాల గోపి గారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి అయిన ఆర్ సన్యాసినాయుడు స్థానిక సింగుపురం లో గల ప్రైమరీ హెల్త్ సెంటర్ (పి.హెచ్.సి) ను మరియు అంపోలులో గల జిల్లా జైలును సందర్శించారు. సింగపురంలో గల పిహెచ్ సి సెంటర్ నందు వివిధ, అంగన్వాడి వర్కర్ల కు పి.సి.పి. ఎన్.డి.టి యాక్ట్ పై అవగాహన కల్పించారు. అంతేకాకుండా జిల్లా జైల్లో ఖైదీలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉచిత న్యాయము లేదా న్యాయ సలహా కావాలనుకున్నవారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించ వచ్చని కోరారు. ఈ సదస్సులో జిల్లా జైలు సిబ్బంది జిఎస్ దివాకర్ నాయుడు, ఎస్ ఉదయ్ భాస్కర్ రావు , జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఆర్.వి.ఎస్ కుమార్, సింగుపురం పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డా.పి. సతీష్ కుమార్ మరియు సుమారుగా 60 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొండపర్తిలో గీతం ఉచిత వైద్యశిభిరం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం దంత వైద్య కళాశాల మరియు ఆస్పత్రి ఆధ్వర్యలో మంగళవారం స్థానిక దొండపర్తిలోని ఉచిత దంత వైద్య శిభిరాన్ని కమ్యూనిటీ హల్‌లో ప్రారంభించారు. ఈ ఉచిత దంత వైద్య శిభిరంలో దాదాపు 180 మందికి పైగా స్థానిక ప్రజలు పాల్గొని దంత పరీక్షలు చేయించుకున్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ బి.సునీల్‌కుమార్, డాక్టర్ వినీక, డాక్టర్ యువరాణి, డాక్టర్ వసుధ, డాక్టర్ ఓల్గా, డాక్టర్ వంశిక, డాక్టర్ స్వాతి, డాక్టర్ డోరోధి తదితరులు పాల్గొన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు, బిపి, సుగర్, దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి కో ఆర్డినేటర్‌గా కె.ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు



# నగరంలో మహిళా మార్ట్ ప్రారంభానికి సన్నాహాలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహిళా మార్ట్ ప్రారంభానికి జివిఎంసి కమిషనర్ సూచనల మేరకు మల్కాపురంలో సన్నాహాలు చేస్తున్నట్లు సోమవారం యుసిడి(పి.డి.), కె.వి. పాపు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు ఆర్థిక స్వాలంబన సాధించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెప్మా వారి ఆధ్వర్యంలో ఇదివరకే తిరుపతి, చిత్తూరు, గూడూరు, పులివెందుల, అద్దంకి తదితర ప్రాంతాలలో జగనన్న మహిళా మార్ట్ ను ప్రారంభించారని తెలిపారు. కమిషనర్ సూచన మేరకు జివిఎంసి పరిధిలో మల్కాపురంలో ఈ మార్ట్ కి మంచి గిరాకీ ఉంటుందని అందువలన మల్కాపురం లో జగనన్న మహిళా మార్ట్ ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేయడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా స్వయం సహాయక సంఘాలు(ఎస్.హెచ్.జి.), స్లం లెవల్ ఫెడరేషన్ (ఎస్.ఎల్.ఎఫ్.) మరియు టౌన్ లెవల్ ఫెడరేషన్(టి.ఎల్.ఎఫ్) సభ్యుల నుంచి వాటాదనం రూ. 110/- లు మరియు సభ్యత్వ రుసుం కింద రూ.40/- లు, ఒక్కొక్కరికి మొత్తం రూ. 150/- లు చొప్పున మహిళా పరస్పర సహకార సంఘంలో రిజిస్ట్రేషన్ కాబడి, ఈ మార్ట్ ద్వారా అన్ని రకాల మహిళా సంఘాల ఉత్పత్తులు మరియు నిత్యావసరాలను విక్రయిస్తారని, ఇందులో సభ్యులే అన్ని బాధ్యతలూ నిర్వహిస్తారని తద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# విద్యపై వ్యయం భవిష్యత్తుకు పెట్టుబడి



ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆయా వస్తువులను, నాణ్యతను ముందుగా తాను స్వయంగా పరిశీలిస్తున్నారు. తొలి రెండేళ్లలో బాలురు, బాలికలకు వేర్వేరు స్కూలు బ్యాగులను పంపిణీ చేయించారు. కానీ, ఈసారి అందరికీ ఒకేరకమైన బ్యాగులను అందిస్తున్నారు. అంతేకాక.. జనరల్ నాలెడ్జిని పెంపొందించేలా ఉండే కవర్ పేజీలతో నోట్‌బుక్స్‌ను అందిస్తున్నారు. యూనిఫారం నాణ్యత విషయంలోనూ రాజీపడకుండా అందిస్తోంది. ఈ విద్యాకానుక వస్తువుల పంపిణీలో ఏవైనా సందేహాలుంటే 9908696785 నెంబర్‌కు పనివేళల్లో సంప్రదించాలని అధికారులు సూచించారు. అలాగే, cmo.apsamagrashiksha@gmail.com లేదా spdapssapeshi@gmail.com కు తెలియచేయాలన్నారు. ఇందుకు సంబంధించి పలు మార్గదర్శకాలనూ జారీచేశారు. కార్యక్రమంలో ఆదోని శాసన సభ్యులు సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. సుదీర్ఘ పాదయాత్రంలో ప్రజల కష్టాలను జగన్ చూశారు. ఇచ్చిన హామీలన్నింటిని సీఎం జగన్ నెరవేర్చారు. చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేశారు. సీఎం జగన్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. నాడు-నేడు కింద? సీఎం జగన్ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడతూ.. వరుసగా మూడో విడత విద్యాకానుకను అందిస్తున్నాం. 47 లక్షల మందికి పైగా విద్యార్థులకు విద్యాకానుకను ఇస్తున్నాం. విద్యాకానుక కోసం ఈ ఏడాది రూ.931 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నేడు ఇచ్చే విద్యాకానుకతో కలిపి ఇప్పటివరకూ మొత్తంగా రూ.2,368 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేశాం. ప్రతి నియోజకవర్గంలో డిగ్రీ కాలేజ్ ఉండాలని సీఎం చెప్పారు. ప్రభుత్వానికి విద్య, వైద్యం రెండు కళ్లు. అక్టోబర్‌లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తామని మంత్రి బొత్స సత్యానారాయణ తెలిపారు.

ఆదోనిలో ఏర్పాటు చేసిన జగనన్న విద్యాకానుక పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేవుని దయతో ఈ రోజు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. 47.40 లక్షల మంది విద్యార్థులకు విద్యాకానుకను అందిస్తున్నాం. విద్యాకానుక కోసం రూ.931 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పేదరికం నుంచి బయటపడాలంటే ప్రతి ఇంట్లో మంచి చదువు ఉండాలి. ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ మీడియం చదువుకోవాలి. నాణ్యమైన చదువుతోనే పేదరికం పోతుంది.

పిల్లలను బడికి పంపే తల్లులకు అమ్మ ఒడి అమలు చేస్తున్నాం. నాడు-నేడు కింద? ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చాం. జగనన్న గోరుముద్ద పథకంతో బడి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నాం. బైజూస్ యాప్‌నుపేద పిల్లలకు అందుబాటులోకి తెస్తున్నాం. విద్యార్థుల కోసం బైలింగువల్ పాఠ్యపుస్తకాలు ఇచ్చాం. ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ కూడా అందజేస్తున్నాం. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చాం. పిల్లల భవిష్యత్‌పై దృష్టిపెట్టిన ప్రభుత్వం మాది. విద్యాసంత్సరం ఆరంభంలోనే విద్యాకానుక అందిస్తున్నాం. 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు ఇస్తున్నాం. ఒక్కో కిట్ విలువ రూ.2వేలు అని సీఎం జగన్ అన్నారు.

**ఆదోనికి సీఎం జగన్ వరాల జల్లు**

స్థానిక ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అడిగిన మేరకు ఆదోనికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీకాలేజ్‌ను మంజూరు చేశారు. ఆటోనగర్, జగనన్న కాలనీలకు బీటీ రోడ్లు, రోడ్ల విస్తరణ కోసం రూ.50కోట్లు మంజూరు చేస్తున్నట్లు సభా వేదికనుంచే ప్రకటించారు.

**అకడమిక్ కేలండర్ ఆవిష్కరణ**

కార్యక్రమం అనంతరం అన్ని పాఠశాలలకు సంబంధించిన 2022-23 విద్యాసంవత్సరం క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు.




# ఏపీలో 2018 గ్రూప్- 1 తుది ఫలితాలు విడుదల

కోతులగుట్టపల్లికి చెందిన కె.శ్రీనివాసరాజు, టాప్ 3లో హైదరాబాద్‌కు చెందిన సంజన సింహ ఉన్నారు.

**త్వరలో గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్: గౌతమ్ సవాంగ్**

ఈ సందర్భంగా సవాంగ్ మాట్లాడుతూ.. "2018 గ్రూప్-1 అభ్యర్థులు నాలుగేళ్లుగా ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. డిసెంబరు 2020లో జరిగిన మెయిన్స్ పరీక్షలో 9,679 మంది పాల్గొన్నారు. డిజిటల్ విధానంలో వ్యాల్యూయేషన్ చేసి గతేడాది ఏప్రిల్‌లో ఫలితాలు విడుదల చేశాం. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ఏడాది మాన్యువల్‌గా వ్యాల్యూయేషన్ చేసి మేలో ఫలితాలు విడుదల చేశాం. హైకోర్టు ఆదేశాల మేరకు 165 గ్రూప్-1 పోస్టుల ఖాళీల భర్తీ కోసం ఇంటర్వ్యూలు పారదర్శకంగా పూర్తి చేశాం. 3 బోర్డులు నియమించి పారదర్శకంగా గ్రూప్-1 ఇంటర్వ్యూలు నిర్వహించాం. నాలుగేళ్లపాటు జరిగిన నియమాక ప్రకియను విజయవంతంగా పూర్తి చేశాం. హైకోర్టు ఇచ్చిన అన్ని ఆదేశాలను ఏపీపీఎస్సీ కచ్చితంగా అమలు చేసింది. వచ్చే నెలలో 110 పోస్టులతో గ్రూప్-1, 182 పోస్టులతో గ్రూప్-2 నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఈనెల 24న దేవాదాయశాఖలో ఈవో పోస్టులకు, 31, రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు రాత పరీక్ష ఉంటుంది. డిజిటల్ వ్యాల్యూయేషన్‌పై న్యాయస్థానంలోనూ విచారణ జరిగింది. టెక్నాలజీ వినియోగంతో రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు వస్తాయి" అని వెల్లడించారు.

# 2024 ఎన్నికల్లో 175 సీట్లు గెలుపే వైకాపా లక్ష్యం

వెళ్లగక్కాడని అన్నారు. అల్లూరికి బాణాలుకొని విలువిద్యను నేర్పించింది చంద్రబాబేనని చెప్పకనే చెప్పాడని అన్నారు. టికెటిచ్చిన పార్టీకి ద్రోహం చేసి, తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన నీ జాతకం బీజేపీ పెద్దలకు తెలుసని, పీఎంఓ జాబితాలో నీపేరు లేదంటే నీకున్న ప్రాధాన్యత ఏమిటో తెలుసుకోవాలని నర్సాపురం ఎంపీ రఘురామక్రిష్ణంరాజుపై మండిపడ్డారు. ఎందుకు బయల్దేరి, ఎందుకు దిగిపోయాడో ఈ విగ్గురాజా (రఘురామక్రిష్ణంరాజు)కు కూడా అర్థం కానట్లుందని, తనని వెనకనుంచి ఉసిగొల్పినవారే ఏదో ఒకరోజు అంతం చేస్తారని తెలుసుకోవాలని విజయసాయి రెడ్డి హితవుపలికారు.

## ప్రతి విద్యార్థికి ఉచితంగా
# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - గజపతినగరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యా కిట్ల పంపిణీ



జగనన్న విద్యా కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్, వైస్ ఎంపీపీ తదితరులు

చోడవరం(విజయభాను న్యూస్) : మండలంలోని గజపతినగరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు జగనన్న విద్య కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు నాగరాజు, విద్యా కమిటీ చైర్మన్ రాపేటి సన్యాసిరావు ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బుద్ధ గంగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు మూడు జతల యూనిఫామ్, ఒక జత బూట్లు, స్కూల్ బ్యాగ్, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస రావు, వైస్ ఎంపీపీ గంగరాజు మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి ప్రతి విద్యార్థికి ఉచి తంగా నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తు న్నారని, ఇందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు కరణం ధర్మశ్రీ సహకారంతో నాడు- నేడు పనులను లక్ష లాది రూపాయలతో చేపడుతున్నారన్నారు. కార్పొరేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిం చేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, పేదరికం కారణంగా చదువుకి దూరం కాకుండా ఉండేందుకు ప్రతి ఏడాది విద్యార్థి తల్లి ఖాతాల్లో అమ్మ ఒడి నగదు వేస్తుం దన్నారు. ప్రతి ఒక్కరు పథకాలు సద్వి నియోగం చేసు కోవాలని, తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనిశెట్టి సుబ్బారావు, సుదర్శన్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ
# వన్‌టౌన్ ఆర్.సి.అధ్యక్షుడిగా సూరాడ అప్పారావు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ విశాఖ, వన్టౌన్ ఆర్ సి అధ్యక్షుడిగా సూరాడ అప్పారావు నియ మితులయ్యారు. రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ విశాఖ చాప్టర్ ప్రెసిడెంట్, జి.కృష్ణమూర్తి, చార్టర్ సెక్రెటరీ వంశీ చక్రధర్ తదితరులు వన్టౌన్ కు చెందిన అప్పా రావును, వన్టౌన్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథు లుగా, డిస్ట్రిక్ట్ గవర్నర్, వి.భాస్కర్ రామ్, డిస్ట్రిక్ట్ చైర్మన్ జి.విశ్వనాథ్ పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుని అంతిమ యాత్రలో పాల్గొన్న రాజబాబు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడి మృతి చెందిన టీడీపీ నాయకులు అప్పికొండ అప్పల నాయుడు అంతిమ యాత్రలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు,రాష్ట్ర కార్యదర్శి గంటానూకరాజు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డిఎస్ఎన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ చాలా మంచి వ్యక్తి, టీడీపీ కి ఎనలేని సేవ చేసారనీ అన్నారు. గత రెండు రోజుల క్రితం పరామ ర్శించడానికి వెళ్లగా అప్పలనాయుడు తాను వైసీపీలో చేరి చాలా పెద్ద తప్పు చేశానని దానికి పరిహారం చేసుకోవడానికి తన చివరి కోరికగ తాను మరణించాక తెలుగుదేశం పార్టీ జెండా కప్పి అంతిమయాత్ర చేయాలని కోరారనీ చెప్పారు. ఆయన కోరిక మేరకు తెలుగుదేశం పార్టీ జెండా కప్పి అంతిమ సంస్కారాలకి ఊరేగింపుగా తీసుకు వెళ్ళడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మూడవ డివిజన్ జనరల్ సెక్రెటరీ నరేంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంటపల్లి యోగే శ్వరరావు, యూత్ ప్రెసిడెంట్ కనకల అప్పలనాయుడు, మూడవ డివిజన్ ఉపా ధ్యక్షులు మారోజు సంజీవ్ కుమార్, కామేష్, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతుల శ్రేయస్సే హెరిటేజ్ డెయిరీ లక్ష్యం

### - హెరిటేజ్ రైతులకు ఏరువాక బోనస్ 6.65 కోట్లు విడుదల
### - జోనల్ మేనేజర్ వి.దివాకరరావు



అచ్చుతాపురం (విజయభాను న్యూస్) : పాడిరైతుల శ్రేయస్సే హెరిటేజ్ డెయిరీ లక్ష్యమని డెయిరీ జోనల్ మేనేజర్ వి దివాకరరావు అన్నారు. మంగళవారం స్థానిక హెరిటేజ్ ప్లాంటును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి, విశాఖ జిల్లా హెరిటేజ్ రైతులకు ఏరువాక బోనస్ అక్టోబర్ 2021 నుండి మార్చి 2022 (6 నెలల) కు 6 కోట్ల 65 లక్షలు విడుదలైనట్లు తెలిపారు. రీజనల్ మేనేజర్ పి నాగ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపకార వేతనాలు, పశువులకు, ఉత్పత్తిదారులకు బీమా సౌకర్యం కల్పిస్తూ , పాడిరైతులకు డెయిరీ అండగా ఉంటుందన్నారు . పాడిరైతు పశువు కృత్రిమ గర్భధారణకు రాయితీపై రూ.50కు అలాగే కృత్రిమ గర్భధారణకు (ఆడదూడ జన్మించుటకు) రాయితీపై రూ. 500 కు చేస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం శాఖ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు, విశాఖ, అనకాపల్లి జిల్లాల ప్లాంట్ మేనేజర్లు , పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 8,9 న తేదీల్లో గుంటూరు జిల్లాలో జరుగు
# ప్లీనరీ సమావేశం విజయవంతం చేయాలి - ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక (విజయభాను న్యూస్ ): జూలై 8,9 తేదీల్లో గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా జరిగే ప్లీనరీ సమావేశం విజయవంతం కోసం నియోజకవర్గంలో ఉన్న, వార్డు కార్పొరేటర్లు, వివిధ హోదాలలో గల కార్పోరేషన్ డైరెక్టర్స్ తో, వివిధ హోదాలలో గల పార్టీ సీనియర్ నాయకులు, వైసిపి పార్టీ ముఖ్య నాయకులతో టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ వైస్సార్సీపీ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ప్లీనరీ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరయ్యి ప్లీనరిని విజయవంతం చేయాలని కోరారు. గాజువాక నియోజకవర్గం నుండి 2 వేలు మంది బయలుదేరాలని పిలుపు నిచ్చారు ఈ సమావేశానికి వార్డు కార్పొరేటర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని
# సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా

### విన్నతి తీసుకోవడానికి కూడా ఎవరులేని ఎంపీడీఓ కార్యాలయం




అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ (విజయభాను న్యూస్) పంచాయతీ కార్మికులకు 21వేలు వేతనలు చెల్లించాలని జీఓ నెంబర్ 551 రద్దు చేయాలని టెండర్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అరకులోయ మండల ప్రజాపరిషత్ కార్యక్రమంలో సోమ వారం ధర్నా చేశారు ఈ సందర్భంగా సీఐటీయూ కార్యదర్శి పి బాలదేవ్ మాట్లా డుతూ గ్రామ పరిశుభ్రత, ప్రజారోగ్యం, పర్యావరణం కాపా డుతూ ఏళ్ల తరబడి పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 21వేలు ఇవ్వాలని, 2015 హైకోర్టు తీర్పు అమలుచేయాలని,జీఓ నెంబర్ 551 రద్దుచేసి 132 జీవోను అన్నిస్థాయిలో అమలు చేయాలని, బకాయి జీతాలు చెల్లించాలని,పదవీ విరమణ బెన్ఫిట్స్ ఇవ్వాలని, టెండర్ విధానం రద్దుచేయాలని, రాజకీయ వేధింపులు ఆపాలని,పని పరికరాలు పంపిణీ చేయలని, తడిపాడి కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తునమన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు సుందర్, లైకోన్, జైరామ్, సుమిత్ర, సీమ, సన్యాసిరావు, బాబురావు, బచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో జగనన్న విద్యా కానుక మూడో విడత పంపిణీ కార్య క్రమం ప్రధానోపాధ్యాయులు యస్. అప్పలరాజు అధ్యక్షతన నిర్వహించారు. స్థానిక యం.పి .టి.సి బైలపూడి దేముడు, మాజీ సర్పంచ్ మండల సము ద్రం, విద్యా కమిటీ చైర్మన్ కె.జగ్గారావు,వైస్ చైర్మన్ కె. రాణి ల చేతుల మీదగా విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్స్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యా యులు అప్పల రాజు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసనానికి అవసరమైన అన్ని వనరులను ప్రభుత్వం సమకూరుస్తోందని,ఇందులో భాగంగా జగనన్న విద్యా కానుక పథకం కింద ప్రతి విద్యార్థికీ ఉచితంగా 3 జతల యూనిఫాం క్లాత్ (కుట్టుకూలితో సహా), ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు, 8వ,తరగతి వరకు బై లింగ్యువల్ (తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో) ఉండే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్‌తో పాటు అదనంగా ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు-తెలుగు డిక్షనరీని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మమైన విద్య విధ్యార్థులు కు అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని,నాడు నేడు పథకంలో బాగంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని,తల్లి దండ్రులు ఈ అవకాశాలను వినియోగించుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.అర్.పి కళాభారతి, ఉపాధ్యాయులు సిహెచ్. చిన్నమ్మాయి, పి.వి. భాస్కరరావు, పి.రాధాకుమారి,పి.ప్రసాద్, కె.గురు నాథరావు, బి.సూరిగోవింద, తల్లిదండ్రులు,పేరెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్య వ్యవస్థకు పెద్దపీట

### మండల కో ఆప్షన్ సభ్యులు బొండా అప్పలరాజు



అనకాపల్లి (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థకు పెద్ద పీట వేస్తున్నారని, మండల కో ఆప్షన్ సభ్యులు బొండా అప్పలరాజు పేర్కొన్నారు. మంగళవారం కొండుపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్దులకు జగన్ విద్యా కిట్లను పంపిణీ చేసారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో బొండా అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అంద జేయడంతోపాటు విద్యార్దులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దీనితో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉద్యమించే అవకాశం ఉందన్నారు. అలాగే విద్యార్దుల తల్లిదండ్రులకు పెనుభారం తగ్గుతున్నాదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్‌లు బొండా ఉమ, గనిరెడ్డి శ్రీరామ్, విద్యార్దులు స్కూలు టీచర్ల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ దర్శకుడు ఆర్. నారాయణమూర్తి కి మాతృవియోగం
### ప్రముఖ వ్యాపార వేత్త, సంఘసేవకుడు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవీఆర్) తన ప్రగాఢ సంతాపం



అనకాపల్లి : ప్రముఖ దర్శకుడు ఆర్. నారాయణమూర్తి కి మాతృవియోగం కలిగిన నేపథ్యంలో ప్రముఖ వ్యాపార వేత్త, సంఘసేవకుడు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవీఆర్) తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నారాయణ మూర్తి తల్లి చిట్టెమ్మ మంగళవారం పరమపదించిన తరుణంలో ఎంవీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. నారాయణ మూర్తి ఎదుగుదల వెనుక ఆయన తల్లి ప్రోత్సాహాన్ని కొనియాడారు. అలాగే తల్లి కోరిక మేరకు సొంత ఊరికి నారాయణ మూర్తి చేసిన సేవలను కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏమైనా ఆమె మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందన్నారు. నారాయణమూర్తి కి భగవంతుడు ఆత్మస్థైర్యం కలగజేయాలని ఈ సందర్భంగా కోరారు.

# విజయభాను

## సంపాదకీయం

### జిఎస్టీ మరింత భారం

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) విధానమే ఒక భారాల కుంపటి కాగా తాజాగా ప్రజలపై ముఖ్యంగా సామాన్య కుటుంబాలపై భారం పడేలా కౌన్సిల్ నిర్ణయాలు తీసుకోవడం దారుణం. చండీగఢ్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో మంగళ, బుధ వారాల్లో జరిగిన భేటీలో తీసుకున్న నిర్ణయాలు ద్రవ్యోల్బణం మరింత పెరగడానికి దారి తీస్తాయి. ఇప్పటివరకూ పన్ను మినహాయించబడిన ప్యాక్ చేసిన, లేబుల్ వేసిన మాంసం, చేపలు, పెరుగు, పన్నీర్, తేనె, గోధుమలు, ఇతర తణధాన్యాలు, బెల్లం, అటుకులు, మొర్మరాలు తదితర ఉత్పత్తులపై ఇకమీదట 5 శాతం పన్ను విధించాలని నిర్ణయించారు. దానికి పన్నుల హేతుబద్ధీకరణ అని ముద్దు పేరు పెట్టారు. విద్యార్థులకు ఉపయోగపడే పెన్సిల్ చెక్కుకునే షార్పెనర్, అట్లాస్ సహా మ్యాప్‌లు, చార్ట్‌లపైనా పన్ను పెంచారు. ఇదీ మోడీ మార్కు విద్యాభివృద్ధి! ఇంధన ఆదాకు, పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఎల్‌ఇడి విద్యుత్ బల్బులు, ఫిక్సర్లు, సోలార్ వాటర్ హీటర్, విద్యుత్ వాహనాలకు పన్ను పెంచడం దారుణం. చెప్పుల పైనా పన్ను పెంచారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరగడంతోపాటు, ఆహారోత్పత్తుల ధరలు ఆకాశాన్ని అంటాయి. ఎగిసిపడుతున్న ద్రవ్యోల్బణం జిఎస్టీ కౌన్సిల్ తాజా నిర్ణయంతో మరింత పెరుగుతుంది. ఆపై వడ్డీ రేట్లు, ఇతర రేట్లు పెరిగి సామాన్యుల జీవనం మరింత దుర్భరమవుతుంది. ప్రజలపైన ఇన్ని భారాలు మోపిన సర్కారు క్యాసినోలు, ఆన్‌లైన్ గేమింగ్, గుర్రపు పందేలు, లాటరీలపై 28 శాతం పన్నులు వసూలు చేయాలనే ప్రతిపాదనను వాయిదా వేయడం గమనార్హం. ఆహారోత్పత్తులను, విద్యా సౌకర్యాలను మరింత ప్రియం చేసింది కాని జూద క్రీడలపై నిర్ణయం చేయడానికే వెనక్కు తగ్గడాన్నిబట్టి జూద క్రీడా గృహాల నిర్వాహకులకు, ఆన్‌లైన్ పేరిట సొమ్ము చేసుకుంటున్న వారి ప్రయోజనాలకు బిజెపి కొమ్ము కాస్తోందని విదితమవుతోంది. రాష్ట్రాలకు జిఎస్టీ పరిహారం పొడిగింపు అంశం ఎజెండాలో ఉన్నప్పటికీ కౌన్సిల్ ఏ నిర్ణయమూ తీసుకోకపోవడం దుర్మార్గం. 2017 జులై 1 నుంచి దేశ వ్యాప్తంగా జిఎస్‌టి అమల్లోకి వచ్చింది. కొత్త పన్ను విధానంలో ఐదేళ్ల పాటు రాష్ట్రాలకు ఆదాయ నష్టం జరిగితే ఆ మొత్తాన్ని కేంద్రం భరించాలనేది జిఎస్టీ చట్ట ప్రధాన నిబంధన. ఐదేళ్లు పూర్తి అవుతుంది కనుక 2022 జులై 1 నుండి పరిహారం నిలిపివేయనున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ఇటీవల వెల్లడించడంతో కరోనా సంక్షోభ నేపథ్యంలో మరికొంత కాలం పరిహారం చెల్లింపు హామీని కొనసాగించాలని అన్ని రాష్ట్రాలు ముక్తకంఠంతో కోరాయి. చాలా కాలంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు విన్నవిస్తూనే వున్నాయి. ఇంత కీలకమైన ఎజెండాపై కౌన్సిల్ ఎలాంటి నిర్ణయమూ తీసుకోకపోవడం రాష్ట్రాల హక్కులను తృణీకరించడమే! పన్ను ఆదాయం పెంచుకోలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు అప్పులు చేస్తామంటే ఎఫ్‌ఆర్‌బిఎం నిబంధనల పేరిట మోకాలడ్డుతూ మరోవైపు ప్రజలపై భారాలు మోపే 'సంస్కరణల'ను అమలు చేస్తే అదనపు అప్పును అనుమతిస్తామని విషమ షరతులు విధిస్తోంది. బిజెపి చెప్పే సహకార ఫెడరలిజం ఇదేనా ? జిఎస్టీ విధానం వస్తే రాష్ట్రాల సొంత ఆర్థిక వనరులకు ముప్పు ఏర్పడుతుందని తొలి నుండీ పలువురు మొత్తుకుంటూనే వున్నారు. అయినా మోడీ సర్కారు మొండిగా తీసుకొచ్చింది. దాని దుష్పరిణామాలు ఇప్పటికే తేటతెల్లమయ్యాయి. ఇప్పుడు మరింత నష్టకరంగా పరిణమిస్తున్నాయి. ప్రజలపై అధిక పరోక్ష పన్నులు వేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విడనాడాలి. సర్కారు ఆదాయానికి సంపన్నులపై ప్రత్యక్ష పన్నులను పెంచాలి. కానీ మోడీ సర్కారు తీరు తిరకాసుగా ఉంది. సంపన్నులకు, దేశ విదేశీ కార్పొరేట్లకూ పన్ను మినహాయింపులు, రాయితీలిస్తోంది. రెండేళ్ల క్రితం 30 శాతంగా వున్న కార్పొరేట్ టాక్స్‌ను 22 శాతానికి తగ్గించడం మూలంగా కేంద్ర ఖజానా ప్రతి ఏటా లక్షన్నర కోట్ల రూపాయలు కోల్పోతోంది. కేంద్ర ప్రభుత్వ పన్ను విధాన ప్రాతిపదికలు మారాలి. సామాన్యులపై పరోక్ష పన్నులను తగ్గించాలిబీ సంపన్నులకు రాయితీలివ్వడం మాని ప్రత్యక్ష పన్నులు పెంచాలి. ఆ దిశగా నిర్ణయాలు తీసుకునేలా ప్రజా ఉద్యమాల ఒత్తిడి పెంచాలి.

# నగరంలో జ్యూయలరి సంస్థలు ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో ఉన్న జ్యూయలరి సంస్థలు నిషేదిత ప్లాస్టిక్ నిర్మూలనకు వారి వంతు సహకారం అందించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. మంగళవారం ఆయన ఆశీల్మెట్ట వద్ద ఉన్న జి.ఆర్.టి. జ్యూయలరి సంస్థలో ప్లాస్టిక్ నిషేధంపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమిషనర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా జి.ఆర్.టి. జ్యూయలరి సంస్థ ఏర్పాటు చేసిన నిషేదిత ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా వాడే వస్తువుల ప్రదర్శనను తిలకించారు. తదుపరి కమిషనర్ మాట్లాడుతూ జి.ఆర్.టి. జ్యూయలరి సంస్థ ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేస్తున్నందుకు అభినందించారు. జి.ఆర్.టి. జ్యూయలరి షాప్ కు వచ్చే వినియోగదారులకు, పనిచేసే ఉద్యోగస్తులకు ప్లాస్టిక్ నిర్మూలనకు అవగాహన కల్పించే విధానం బాగుందని, అలాగే మిగిలిన చిన్న, పెద్ద జ్యూయలరి యాజమాన్యాలు నగరంలో నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వలన జరిగే అనర్ధాలను ప్రతి వినియోగదారులకు తెలియజేయాలని అన్నారు. ప్లాస్టిక్ సమాజానికే పెనుముప్పుగా మారుతుందన్నారు. ప్రపంచ యుద్ధంలో ప్లాస్టిక్ అన్వేషణ జరిగిందని, అప్పుడు అది చాలా అవసరమైనదని అన్నారు. అప్పుడున్న అవసరం. ఇప్పుడు ప్లాస్టిక్ లేకపోతే మనం లేమేమో అని ఆలోచించే పరిస్థితికి వచ్చిందన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన సకల జీవులు అనారోగ్యంపాలు అవ్వడమే కాకుండా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. మన నగరంలో పౌరులందరూ తమ బాధ్యతగా ఈ ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని, పర్యావరణ హితమైన వస్తువులను వినియోగించాలని కమిషనర్ జి.ఆర్.టి. జ్యూయలరి సంస్థ యాజమాన్యానికి, ఉద్యోగస్తులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్. ఎస్. వర్మ, నాలుగవ జోనల్ కమిషనర్ చక్రవర్తి, జి.ఆర్.టి. జ్యూయలరి సంస్థ మేనేజర్ సురేష్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అగ్నివీరుల కోసం విశాఖలో ఎంపికలు

ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో అగ్నివీరుల ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీలోగా రిక్రూట్ మెంట్ ర్యాలీ రిజిస్ట్రేన్ అన్‌లైన్ ద్వారా చేసుకోవాలని రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. ఆగస్టు ఏడో తేదీ నుంచి అడ్మిట్ కార్డులు ఆన్ లైన్ ద్వారా జారీ చేస్తామని తెలిపారు. ఆర్మీ కాలింగ్ మొబైల్ యాప్ ద్వారా అభ్యర్థుల సందేహాలను తీర్చుకునే అవకాశం కల్పించారు. విశాఖ ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయానికి ఫోన్ చేసి (0891-2756959,0891-2754680) తమ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## కవి సమయం

### మనసు మాట వినదు

మనసుపై ఆధిపత్యం సాధించినవాడే విజయుడు
మానసిక చిత్తవృత్తులను నిరోధించటమే మహారాజయోగం
మనిషి నడవడిక మనసుపై ఆధారం
మనసే మనిషికి మకుటంలేని మహారాజు
స్పందించటం మనసు లక్షణం
నిలకడలేనితనం దీని దుర్గుణం
విసుగు, విరామం లేకుండా అవిశ్రాంతంగా
ఊసరవెల్లిలా దేహాన్ని, రూపాన్ని,
బుద్ధిని బట్టి లక్షణాలను మార్చుకుంటుంది
మనసు అనురక్తికి అంతు లేదు
మనిషిని కీలుబొమ్మను చేసి ఆడిస్తుంది
మనసుకు అభ్యాసాన్ని అలవరిస్తే,
దివ్యత్వాన్ని అందిస్తుంది
మనసుతోనే పరమాత్మను చూడగలం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : ఆషాఢ; తిథి : సప్తమి ప.2.49; ఉత్తర ఉ.8.05; సా.వ.4.33ల 6.10.

బుధవారం 06-07-2022

a **మేషం** : కుటుంబ సమస్యలు, ఆర్థిక వ్యవహారాల పట్ల శ్రద్ధ వహిస్తారు. బ్యాంకు వ్యవహారాల్లో ధనం పట్ల, అపరిచితులతో మెళకువ అవసరం. కోల్పోయిన అవకాశం, వస్తువులు చేజిక్కించుకుంటారు. b **వృషభం** : ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. రాజకీయనాయకులకు ప్రయా ణాల్లో మెళకువ అవసరం. బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. ఆపద సమయంలో సన్నిహితులు అండగా నిలుస్తారు. ఆహార వ్యవహారాల్లో మెళ కువ అవసరం. సోదరీ, సోదరుల మధ్య అనురాగ వాత్సల్యాలు పొంద గలవు. C **మిథునం:** వైద్యులకు శస్త్ర చికిత్స చేయునప్పుడు ఏకాగ్రత అవ సరం. ఆలయ సందర్శనాలలో ఇబ్బం దులను ఎదుర్కొంటారు. నిరుద్యోగులకు ప్రముఖుల సహకారంతో సదవకాశాలు లభిస్తాయి. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. విద్యార్థులు ప్రేమ వ్యవహా రాలకు దూరంగా ఉండ టం మంచిది. d **కర్కాటకం** : ఖర్చులు పెరిగినా ఆర్థిక సంతృప్తి, ప్రయోజనం పొందుతారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూ సమాచారం అందుతుంది. స్త్రీలకు ప్రతి విషయంలో ఓర్పు , నేర్పు అవసరమని గమనించండి. రాజకీయ రంగాల్లో వారు ప్రత్య ర్థుల వల్ల సమస్యలు ఎదుర్కొంటారు. e **సింహం** : ఉద్యోగస్తులకు విధి నిర్వహణలో మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. వస్త్ర, బంగారం, ఫ్యాన్సీ, మందులు, స్వీట్ షాపు వ్యాపారులకు పురోభివృద్ధి. విద్యార్థులకు అనుకోని చికాకులు ఎదురవుతాయి. రాజకీయాల్లో వారికి కార్యకర్తల వల్ల ఇబ్బందులు తప్పవు. ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. f **కన్య** : మిత్రుల సహాయ సహకారాలు అందించడం వలన కొన్ని సమస్యలకు పరిష్కారమార్గం కానరాగలదు. ఇతరుల కారణంగా మీ పనులు, కార్యక్రమాలు వాయిదా పడటంతో నిరుత్సాహం తప్పదు. మీ మాటకు కుటుంబంలో విలువ పెరుగుతుంది. దంపతుల మధ్య మనస్పర్థలు చోటుచేసు కుంటాయి. g **తుల** : వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. పత్రికా, ప్రైవేట్ రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. బంధువుల రాకతో మానసిక ఆందోళన తప్పదు. స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులు ఎదు ర్కొంటారు. h **వృశ్చికం** : ఆపరిష్కృతమై మీ సమ స్యలు పరిష్కార దిశగా పయ నిస్తాయి. రాబడికి మించి ఖర్చులు అధికమవుతాయి. ప్రము ఖుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. సాంఘిక కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. శ్రీవారు, శ్రీమతి గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే పరిణామాలు ఎదుర్కొంటారు. i **ధనుస్సు** :ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. ఉద్యోగస్తులు పై అధికారులకు వివరణ ఇచ్చు కోవలసిన పరిస్థితులు నెలకొంటాయి. పెద్దల సలహాలను పాటించి మీ గౌరవాన్ని నిలబెట్టుకుంటారు. వ్యాపారాభివృద్ధికి చేయు కృషి సత్ఫలితాలను ఇస్తుంది. ధనం చేతిలో నిలబడటం కష్టం కావచ్చు. j **మకరం** :ఉపాధ్యా యులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. వాతా వరణంలోని మార్పులు వల్ల మీ పనులు వాయిదా పడతాయి. పని పట్ల మరింత శ్రద్ధ, ఏకా గ్రత అవసరం. స్త్రీలకు అలంకారాలు, విలాసవస్తువుల పట్ల మక్కువ పెరుగుతుంది. మీ కళత్ర మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికి బాగా శ్రమిస్తారు. k **కుంభం** : కొత్త అనుభవం ఎదురై నందుకు ఆనందించండి, వాహనం అమర్చుకోవాలనే మీ కోరిక నెరవేరు తుంది. విద్యార్థులకు మిత్ర బృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమ దాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. L **మీనం** : వ్యాపా రాలు మరింతగా పుంజు కుంటాయి. గృహానికి కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో పునారాలోచన మంచిది.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన



రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్యవంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామచంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించినయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరింపచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మవంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమానమైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసినవాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

## చోడవరంలో ఘనంగా
# జగన్నాథస్వామి ఉత్సవాలు
### నరసింహ అవతారంలో దర్శనమిచ్చిన స్వామి వారు



చోడవరం(విజయభాను న్యూస్)- చోడవరం పట్టణంలోని బలభద్ర సుభద్ర సమేత జగన్నాథ స్వామి వారి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. స్థానిక కేశవ స్వామి ఉప ఆలయంలో కొలువైన జగన్నాథ స్వామి వారు మంగళవారం నరసింహ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు సుదర్శనం సీతారామా చార్యులు బలభద్ర, సుభద్ర, సమేత జగ న్నాథ స్వామి వారికి విశేష అలంకరణ, పూజా కార్య క్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు.

అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# నార సంచులను పంపిణీ చేసిన
## కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



ఆనందపురం (విజయభాను న్యూస్) : వేములవలస పూల మార్కెట్ లో వెములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ మార్కెట్ లో ఉన్న కూర గాయల వ్యాపారస్తులకు నార సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఒక్కసారి విని యోగించి వదిలేసిన ప్లాస్టిక్ సంచులను నిషేధించారనీ గుడ్డ నార సంచులు విని యోగించాలని తద్వారా పర్యావరణాన్ని పరి రక్షించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని వ్యాపారస్తులకు తెలియజేశారు.

## పూడిమడకలో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మండలంలో మత్యకార గ్రామమైన పూడ మడకలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ చేతుల మీదుగా జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ ఎంపీటీసీ చేపల శ్రీరాములు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలవరపు పారునాయుడ , ఉప సర్పంచ్ గంగి లక్ష్మీరవి, వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు సూరాడ ధనరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న
# కేంద్ర మంత్రి సోము ప్రకాష్



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని కేంద్ర వాణిజ్య మరియు పారిశ్రామిక సహాయ మంత్రి సోము.ప్రకాష్ దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేయగా ఆలయ అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదమును,స్వామివారి శేష వస్త్రమును అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చోడ్రాజు.కృష్ణంరాజు,కామర్స్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నృసింహ అవతారంలో
## జగన్నాథస్వామి



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక జగన్నాథ స్వామి ఆలయంలో స్వామి వారు మంగళవారం నృసింహ అవతారం లో దర్శనమిచ్చారు. అర్చకులు స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆద్యాత్మిక ప్రవచనాలు జరగనున్నట్లు వంశపారంపర్య అర్చకులు రొంపిచెర్ల సింగరా చార్యులు తెలిపారు.

## ఈనెల 31 లోపు
## హిందీ పరీక్షల ఫీజులు చెల్లించాలి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : దక్షిణభారత హిందీ పరీక్ష ప్రచారసభ చెన్నై వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న హిందీ పరీక్షలుకు ఈనెల 31 లోపు ఫీజులు చెల్లించ వచ్చనీ ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. హిందీ పరిచయ్,ప్రాథమిక,మధ్యమ, రాష్ట్ర భాష ,ప్రవేశిక పరీక్షలకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 31 వరకు వ్యవధి ఉందనీ తెలిపారు. నెహ్రూ నగరపాలకసంస్థ కేంద్రం లో కూడా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు 8985647419 నంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు.

## సత్యదేవుని దర్శించుకున్న
## సినీ హీరో అశ్విన్‌బాబు



అన్నవరం (విజయభాను న్యూస్): కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివార్ని సినీ హీరో అశ్విన్ బాబు దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు దర్శనమనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేయగా అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.శ్రీ స్వామివారి దర్శనం అనంతరం కొండ దిగువన గల శ్రీ వల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్రత పురోహితుడు రుషి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో
# ఇంటర్ విద్యార్థిని మృతి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధి అక్కయ్యపాలెంలోని ఓ హాస్టల్‌లో ఉంటున్న ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...టెక్కలి ప్రాంతానికి చెందిన కె.శ్రావణి నగరంలోని శ్రీవిశ్వ కళాశాలలో ఇంటర్ బైపీసీలో చేరింది. అయితే హాస్టల్‌లో ఉన్న శ్రావణికి ఒంట్లో నలతగా ఉండటంతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్లారు. అక్కడి నుంచి హాస్టల్‌కు తిరిగి తీసుకువచ్చారు. హాస్టల్‌కు వచ్చిన అనంతరం శ్రావణి ఆరోగ్యం మరింత క్షిణించడంతో సీతమ్మధారలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్లారు.

అయితే శ్రావణి చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో ఆసుపత్రి వర్గాలు నాలుగో పట్టణ పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు సీఐ ఎన్.సాయి ఆధ్వర్యంలో ఎస్ఐ గౌరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి కారణాలు తెలియవలసి ఉందని, పోస్టుమార్టం అనంతరం పూర్తి వివరాలు వెల్లడి అవుతాయని ఎస్ఐ గౌరి తెలిపారు.

# పూడిమడక టెన్త్ టాపర్ కు అభినందనలు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మత్స్యకార గ్రామమైన పూడిమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 561 మార్కులు సాధించి టెన్త్ టాపర్ గా నిలిచిన కాషారపు శైలును వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోలవరపు పారునాయుడు, పూర్వపు ప్రధానోపాధ్యాయులు యన్.కృష్ణానంద్ పట్నాయిక్ అభినందించారు. ఈ సందర్భంగా పారునాయుడు మాట్లాడుతూ శైలు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. శైలు చదువుకు తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగిరి లక్ష్మీరవి, వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు సూరాడ ధనరా, ఉపాధ్యా యులు తదితరులు ఉన్నారు.

# కరెంటు స్థంభాలు మార్చాలి

భీమునిపట్నం (విజయ భాను న్యూస్) : తగరపువలస ఆదర్శ నగర్ లో నూతనంగా నిర్మించిన సి.సి రోడ్డు మధ్యలో గల మూడు కరెంటు స్థంబాలు తొలగించాలని భీమిలీ జోన్ 1,2 వార్డుల బీజేపీ అధ్యక్షురాలు శీరపు రామలక్ష్మి డిమాండ్ చేశారు. ఆదర్శ నగర్ వెనుక భాగంలో ఇటీవల సి.సి రోడ్డు వేశారని కానీ మార్గ మధ్యలో గల కరెంటు స్థంభాలను అలాగే వదిలేశారని రామలక్ష్మి అన్నారు.

దానివల్ల రాత్రి పూట పాదచారు లకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. కాలనీ లో ఎవరికైన ఆరోగ్య సమస్య లు వస్తే కనీసం అంబులెన్సు వచ్చే పరిస్థితి లేదని ఈ విషయం పై విద్యుత్ అధికారులను సంప్రదించగా వారు ఇది ఖర్చుతో కూడుకున్నదని స్తంభాన్ని తొల గించడానికి ప్రభుత్వానికి డబ్బు చెల్లించి మార్చుకోవాలని చెప్పారు.

ఇదే విషయం జోనల్ కమీషనర్ వారికి కూడా తెలియజేసామని,

కానీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని. ఈ యొక్క సమస్య ఏ ఒక్కరి ఇంటికి సంబందించినది కాదని స్థానిక సమస్య అని సమస్యని దృష్టి లో పెట్టుకొని వెంటనే రోడ్డు మధ్యలో ఉన్న కరెంటు స్థంభాలను తొలగించి నివాసం ఉంటున్న ప్రజలకు న్యాయం చేయాలని ఆమె అధికారులను కోరారు.

## ప్రాథమిక వైద్యకేంద్రంలో
## సిఐటియు మండల కమిటీ అధ్వర్యంలో ధర్నా



అనంతగిరి(విజయభాను న్యూస్) : అనంతగిరి ప్రాథమిక వైద్యకేంద్రం లో సిఐటియు మండల కమిటీ అధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో...

సిఐటియు మండల కమిటీ సభ్యులు లిజన్ని సుబ్బారావుగా మాట్లాడుతూ 14 తేదీ న సి హెచ్ డబ్ల్యు ఆశా కార్యకర్త ప్రమోట్ చేయాలి ఆశాలకు గౌరవ వేతనం 15వేలు రూపాయలు పెంచాలి, పనిబారాన్ని తగ్గించాలని, సంక్షేమం పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, కోవిడ్ కాలంలో మరణించిన ఆశాల కుటుం బాలకు 10 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని, తదితర అంశాలతో కూడిన విన్నతి పత్రం డా.అనూష రావుకి అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సిహెచ్ డబ్ల్యూ పాల్గొన్నారు.

# విశాఖ బ్రాండ్ వైజాగ్ వారియర్స్

**-ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ద్వారా రూరల్ క్రికెటర్లకీ మంచి అవకాశాలు**
**- భారీ ఆఫర్తో ప్రతిష్టాత్మక వైజాగ్ వారియర్స్ దక్కించుకున్న పల్సస్**
**- ఫ్రాంఛైజీ ఓనర్ డా.గేదెల శ్రీనుబాబు**

విశాఖపట్నం : ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఆడే వైజాగ్ వారియర్స్ ఫ్రాంచైజీ విశాఖ బ్రాండ్ అని పల్సస్ సీఈవో డా. గేదెల శ్రీనుబాబు పేర్కొన్నారు. వైజాగ్ వారియర్స్ లోగో, థీమ్ సాంగ్ ని మంగళవారం లాంచ్ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. విశాఖలో ఉన్నతవిద్య అభ్యసించి-అంత్ర ప్రెన్యూర్గా ఎదిగిన ప్రాంతం పేరుతో వున్న వైజాగ్ వారియర్స్ ఫ్రాంచైజీ దక్కించు కోవడం చాలా గర్వంగా ఉందన్నారు. మా ఫ్రాంచైజీ ద్వారా వైజాగ్ వారియర్స్లో గ్రామీణ ప్రాంత క్రికెటర్లకి అవకాశం కల్పిస్తామన్నారు.

వారిలో నైపుణ్యాన్ని క్రికెట్ ప్రపంచానికి పరిచయం చేస్తామని పేర్కొన్నారు. వైజాగ్ వారియర్స్ ఆటగాడిగా రాణించడం ద్వారా ఐపీఎల్ అవకాశాలు దక్కించుకోవచ్చని, అక్కడ మంచి ఆటతీరు కనబరిస్తే అంతర్జాతీయ ఆటగాడిగా ఎదిగేందుకు ఏపీఎల్ మంచి వేదిక కానుందన్నారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ లో పాల్గొనే అన్ని ఫ్రాంచైజీలకంటే వైజాగ్ వారియర్స్కి డిమాండ్ ఎక్కువగా వుందని, అందుకే హెరీం టీమ్ వైజాగ్ వారియర్స్ని అధికమొత్తం కోట్ చేసి దక్కించుకున్నామని చెప్పారు. టీమ్లో జాతీయ, రంజీ, ఐపీఎల్ ఆడిన అనుభవం వున్న క్రికెటర్లు చాలా మంది వున్నారని, ఎక్కువమంది ఆల్రౌండర్లని తీసుకున్నామని, నేషనల్ ప్లేయర్లతో కలిసి స్థానిక క్రికెటర్లు ఆడటం వల్ల వారి ఆటతీరు మెరుగు పడేందుకు దోహదపడుతుందన్నారు. బీసీసీఐ సర్టిఫైడ్ కోచ్, సహాయసిబ్బందిని నియమిం చామని... వీరంతా కలిసి వైజాగ్ వారియర్స్ని చాంపియన్గా నిలబెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

వైజాగ్ వారియర్స్ ఫ్రాంచైజీని దక్కించు కున్న పల్సస్ గ్రూప్, ప్రధాన భాగస్వామిగా న్ స్పోర్ట్స్ సీఈఓ నరేంద్ర రామ్ నంబుల మరియు మేజర్ స్పాన్సర్ లైఫ్సున్ కంపెనీ ఉంది. కో స్పాన్సర్స్ ఫ్లూయెంట్ గ్రిడ్, డఫా న్యూస్, ఉషా ప్రైమ్ హాస్పిటల్ వ్యవహరించనున్నాయి.

## డెంగీ మాసోత్సవాలను పురస్కరించుకొని శ్రీరాంపురం గ్రామంలో అవగాహనా ర్యాలీ కార్యక్రమం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా పాయకరావుపేట రూరల్ మండలం శ్రీరాంపురం పి.హెచ్.సి నుండి డెంగీ మాసోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన అవగాహన ర్యాలీ

మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాయుడు సూచనల మేరకు 10 గ్రామ సచివాలయాలు వద్ద అవగాహన ర్యాలీలు, శిబిరాలు నిర్వహించామని డాక్టర్ పి కావ్య తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాంపురం గ్రామంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ ఎంపీహెచ్వో ఆర్ జె బాలాజీ సింగ్ పర్యవేక్షణలో హెల్త్ సూపర్వైజర్ డి సూర్య నారాయణ ఆధ్వర్యంలో మలేరియా ఇంచార్జ్ నోడల్ ఆఫీసర్ పి.ఎన్.వి.ఎస్. ప్రసాద్ ఆధ్వర్యంలో 10 గ్రామ సచివాలయాల హెల్త్ సెక్రటరీలు మరియు ఎం.ఎల్.హెచ్.పి లు, ఆశా కార్యకర్తలు గ్రామ వాలంటీర్లు మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంఛార్జి నోడల్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఇంటి దగ్గర పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అలాగే నీటి నిలువలు ఎక్కువ లేకుండా చూసుకోవాలని, ప్రతి ఒక్కరు దోమ తెరలు వాడాలని , ప్రతి కంటిన్యూ పై మూతలు ఉండేలా చూడాలని తద్వారా దోమల్ని నివారణ చేయడానికి వీలవుతుందని అలాగే ఎవరికైనా సరే దగ్గు జలుబు, జ్వరము, కండ రాల, కీళ్ల నొప్పులు, ఒంటిపై దద్దుర్లు మరియు వాంతులు, విరోచనాలు వచ్చిన వెంటనే తక్షణం మీ దగ్గరలో గల సచివాలయ హెల్త్ సెక్రెటరీ లేదా ఆశా కార్యకర్తని సంప్రదించాలని అక్కడ ఉపశమనం కలుగకపోతే దగ్గర్లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యుడి సలహాలు పొందాలని సూచించారు.

## యోగ సిద్ధాంజనేయ స్వామికి సింధూర అర్చన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జాతీయ రహదారి సూర్య నగర్లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారికి శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్ర దాయంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచా ర్యులు సింధూర అర్చన ప్రత్యేక పూజలు నిర్వ హించారు. సన్నిధిలో భక్తులచే సామూహికంగా సుందరకాండ పారాయణ జరిగింది.

స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బ రాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎమ్.వి.రాజ శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, పరిసర ప్రాంతవాసులుస్వామివారిని దర్శించుకున్నారు.

## గిరి ప్రదక్షిణ మార్గాన్ని పరిశీలించిన అధికారులు



సింహాచలం (విజయభాను న్యూస్) : సింహాద్రి నాథుడు కొలువుదీరిన సింహగిరి ప్రదక్షిణ ఈనెల 12న జరగనున్న నేపథ్యంలో జిల్లా అధికారులు మార్గాన్ని పరిశీలించారు. రెండేళ్ల విరామం తర్వాత ఉత్సవం జరుగు తుండడంతో భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందన్న ఉద్దేశంతో అధికారులు పక్కా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎం.వి.సూర్య కళ సారధ్యంలో దేవస్థానం ట్రస్టీ బృందం ప్రత్యేక వాహనాల్లో ప్రదక్షిణ మార్గం 32 కిలోమీటర్లు కలియతిరిగారు. స్టాల్స్, మరుగుదొడ్లు, ట్రాఫిక్, అప్పన్న పుష్పరథం ప్రయాణం వంటి అంశాలపై చర్చించారు. ఈ పర్యటనలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఇంజనీర్లు శ్రీహరి, సుధాకర్, వేణుగోపాల్, ఏసీపీలు పెంటారావు, కుమార స్వామి, అన్నిమాపక అధికారులు, సీఐలు, దేవస్థానం పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. మెట్ల మార్గాన్ని పరిశీలించిన ఈవోగిరిప్రదక్షిణ నేపథ్యంలో సింహగిరి మెట్ల మార్గాన్ని ఈవో ఎం.వి.సూర్యకళ పరిశీలించారు. అవస రమైన చోట్ల మరమ్మతులు జరపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు. ఆమె వెంట ఈఎస్ డి.జి.శ్రీనివాసరావు, డీఈఈ బి.రాంబాబు ఉన్నారు.

## ఒకే కమిషన్ ఇవ్వాలని రేషన్ డీలర్ల ఆందోళన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దేశవ్యాప్తంగా రేషన్ డీలర్లందరికీ ఒకే రకంగా కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రేషన్ డీలర్ల సంఘం నాయకులు ఆందోళన నిర్వ హించారు. రేషన్ డీలర్ల దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం నాయకుడు బైన ఈశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వం డీలర్లకు ఇచ్చే కమి షన్లో చాలా భాగం ఖర్చుల కిందే పోతున్న దన్నారు. డీలర్లకు ఇస్తున్న కమిషన్ ఏమాత్రం చాలడం లేదన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద డీలర్ల సమక్షంలో సరకులు తూకం వేసి ఇచ్చేలా చూడాలని, కమిషన్ ప్రతీ నెలా ఇవ్వాలని, మిగిలిపోయిన పంచదార, కందిపప్పులపు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జగనన్న విద్యాకానుక పంపిణీ కార్యక్రమం






అనంతగిరి(విజయభాను న్యూస్) : అనంతగిరి మండల కేంద్రములో గల మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాల ఆవరణలో జగనన్న విద్యాకానుక కార్యక్రమాన్ని అనంతగిరి సర్పంచ్ సోమెల. రూతు, అనంతగిరి మండల విద్యా శాఖాధికారి ఎల్.బి.వెంకట రావు, ((ఏటిడబ్ల్యూఓ) కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మల్లేశ్వరి, పాఠశాల కమిటీ చైర్మన్

మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పొందుతూ, నాణ్యమైన విద్యాను అంది పుచ్చు కొవాలని ఈ సందర్భంగా తెలిపారు. జగనన్న కిట్ పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో...

పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కమిడి .కుమారి,

ఎమ్.సురేష్ వి.వి.ఈశ్వరరావు, నరాజి. మల్లేశ్వర రావు,పేరంటాలు, క్రిష్ణవేణి మరియు విద్యా ర్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని వివిధ పంచాయితీలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి. ప్రభావతి డిమాండ్ చేసారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ పంచాయితీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు చెల్లించాల్సిన వేతన బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు.నారపాడు పంచాయితీ అమ్ములపాలెం పారిశుధ్య కార్మికులకు గత 7 నెలలుగా వేతనాలు చెల్లించాల్సి ఉందన్నారు. అలాగే సబ్బవరం మేజర్ పంచాయితీ పారిశుధ్య కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించాల్సి ఉందన్నారు. అలాగే పలు పంచాయితీల్లో పారిశుధ్య కార్మికులకు వేతనాలు బకాయిలను వెంటనే చెల్లించాలని నిరసన చేసారు. అనంతరం ఆర్. ఐ, బి. వీరయ్యకు వినతి పత్రం అందజేశారు. మండలంలో సిపిఎం చేపట్టిన ఇంటింటికి కార్యక్రమంలో వంగలి,సబ్బవరం సాయినగర్ కాలనీ లో పారిశు ధ్యం, డ్రైనేజీ, సి సి రోడ్డు లు, త్రాగునీరు,వీధి లైట్ లు సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఇరువాడ కుమ్మరి కాలనిలో డ్రైనేజీ, త్రాగునీరు, వీదిలైట్ లు ఏర్పాటు చేయాలన్నారు.మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయితీ శివారు ఆదిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన రజక కులానికి చెందిన చోడవరపు దుర్గ అనే మహిళకు జగనన్న కాలనీ స్థలాన్ని పైడివాడలో మంజూరు చేశారని,తీరా స్థలం దగ్గరకు వెళ్లి చూస్తే, ఆస్థలం రోడ్డు లో కలిసి పోయిందని నేతలు తిప్పుతున్నారని, ఆమెకు వెంటనే కేటాయించిన ఇల్లు స్థలం అధికారులు చూపించాలని డిమాండ్ చేసారు. పెరిగిన,డీజిల్, పెట్రోలు, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ప్రభుత్వం రేషన్ డిపోల ద్వారా 13 రకాల నిత్యావసర వస్తువులు అందించాలన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి, ఊడి రామునాయుడు పారిశుధ్య కార్మికులు సముద్రం ఆదయ్య, కోటి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సినిమా ఇతర భాషలతో పోటీ పడాలి

**- డైరెక్టర్ ఎం.వి.రఘు**




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : తెలుగు సినిమా ఇతర భాషల్లో సినిమాలతో పోటీ పడే రీతిలో చిత్రాలను నిర్మించాలని ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రముఖ సినిమాటోగ్రాఫర్ డైరెక్టర్ ఎం.వి.రఘు అన్నారు. వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ సెమినార్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగులో వారానికి కనీసం 10 నుంచి 12 సినిమాలు విడుదల అవుతున్నాయి అందులో ఒకటి రెండు సినిమాలు కూడా ప్రేక్షకాదరణ పొందలేక పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిత్ర దర్శకులు మంచి కథాంశాన్ని ఎంచుకోవడం లోనూ, పిక్చరైజేషన్ నిర్మించడంలో ప్రేక్షకులను ఆదరింఏవిధంగా ముందుకు సాగలేక పోతున్నా రన్నారు. వచ్చిన సినిమాల్లో అనేకం ఇతర భాషల నుంచి డబ్బింగ్ చేసిన సినిమాలు వస్తున్నాయని, అదే సక్సెస్ అవుతానని పేర్కొన్నారు. తెలుగు సినిమా ఎల్లలు దాటి ముందుకు వెళ్ళిన అప్పుడే విజయానికి చేరువ ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఫిలిం సొసైటీ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్ఏడి పాల్, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి, వైజాగ్ ఫిలిం సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు, రమణ, చిన్నారావు, గాయత్రి, బాబ్జి తదితరులు పాల్గొని డైరెక్టర్ రఘు ను సత్కరించారు. తెలుగు చిత్ర దర్శకులు సెల్ఫ్ సెన్సార్ విధానాన్ని కూడా అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని సినిమారంగంలో ఎదురవుతున్న అనుభవాలకు సంబంధించిన అంశాలపై డైరెక్టర్ రఘు తో ముచ్చటించారు.

## శిష్టకరణం ఆణిముత్యాలకు సన్మానం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ ఖ్యాతి గడించిన శిష్టకరణం చిన్నారులకు శిష్టకరణం యువత ఘనంగా సత్కరించింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కంటి మహంతి అనుష పట్నాయక్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ కే మహంతి కార్పొరేషన్ డైరెక్టర్లుదండు మహంతి లక్ష్మణరావు శ్రీమతి పోతు మహంతి నాగమణి పక్కి రామకృష్ణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ప్రశాంతి పట్నాయక్ రాష్ట్ర యువత అధ్యక్షులు మానాపురం సురేష్ కుమార్ శిష్టకరణం కుల పెద్దలు జయతి ఉమా మహేశ్వరరావు ఆరిక తోట చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. శిష్టకరణం యువత వెల్ఫేర్ సొసైటీ ప్రారంభించి శిష్టకరణాల లో మంచి ప్రతిభా పాటవాలు కళాత్మకత సృజనాత్మకత ఉన్న చిన్నారులను రాష్ట్ర నలుమూలల నుండి గుర్తించి వారిని సన్మానించి శిష్టకరణం సమాజానికి పరిచయం చేసే సదుద్దేశంతో ఈరోజు శిష్టకరణం ఆణి ముత్యాలు అనే పేరుతో భారతదేశం తరపున థాయిలాండ్ లో జరుగుతున్న అంతర్జాతీయ కల్చరల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంకు మన ప్రతినిధిగా వెళ్తున్న చిన్నారి రఘుపాత్రుని హర్షిత టీనా భారతదేశం జరిగిన శ్యాప్ టెన్నిస్ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ తరపున గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారి జగ్గు మంత్రి ఇషిత పట్నాయక్ మరియు 12 సంవత్సరాలు చిన్న వయసులోనే వెబ్సైట్లు గూగుల్ యాప్ స్టోర్ లో ఉన్న యాప్ల క్రియేట్ చేస్తు అంతర్జాతీయ గుర్తింపు పొందిన జగ్గు మంత్రి సాయి కార్తీక్ పట్నాయక్ను ఈ సందర్భంగా సన్మానించారు.

## సీహెచ్ఎల్ ఆసుపత్రులను కొనుగోలు చేసిన హైదరాబాద్ కేర్ హాస్పిటల్ గ్రూప్



విశాఖపట్నం : దేశంలోనే అతిపెద్ద హాస్పిటల్ నెట్వర్క్ కలిగిన మధ్యప్రదేశ్ ఇండోర్ కు చెందిన సీహెచ్ఎల్ ఆసు పత్రులను కొనుగోలు చేసినట్లు హైదరాబాద్ కు చెందిన కేర్ హాస్పిటల్ గ్రూప్ ప్రకటించింది. భారతదేశంలో మొదటి కార్పొరేట్ హాస్పటల్ గా పేరుగాంచిన సంరక్షణ హాస్పి టల్ లిమిటెడ్ (సీహెచ్ఎల్) కార్డియాలజీ,కార్డియాక్ శస్త్రచికిత్స, న్యూరో, లివర్ ట్రాన్స్ప్లాంట్ తదితర క్లిష్టమైన క్లినికల్ రంగాలలో ఎంతో నైపుణ్యత కలిగి ఉందని కేర్ హాస్పిటల్ సీఈఓ జనదీప్ సింగ్ తెలిపారు. సీహెచ్ఎల్ ఆసుపత్రులను కొనుగోలు చేయడం ద్వారా దాదాపు 1200 మందికి పైగా వైద్యులు,ఆరువేలమందికి పైగా సిబ్బంది తో మిలియన్ల మంది రోగులకు మరింత నాణ్యమైన సేవలను అందచేస్తున్నామన్నారు. గత ఇరవై ఐదు సంవత్సరాలలో గుండె, కాన్సర్, న్యూరో, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ఆర్థోపెడిక్, మూత్రపిండాలు, ఇంటిగ్రేటెడ్ ట్రస్పాంటేషన్ తదితర రోగులకు అద్భుతమైన చికిత్స అందించామని తెలిపారు. గత పాతికేళ్ల చరిత్రలో ఇదొక మెయిలు రాయిగా మిగిలి పోతుందన్నారు. సీహెచ్ఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ భార్గవ మాట్లాడుతూ సీహెచ్ఎల్ ఆసుపత్రులలో ప్రఖ్యాత కేర్ హాస్పిటల్స్ భాగస్వామ్యం కావడం తమకెంతో ఆనందంగా ఉంద న్నారు. గత 21 ఏళ్లుగా సీహెచ్ఎల్ క్లినికల్ బృందం రోగులకు అసాధారణ సంరక్షణ అందిస్తూ అనేక గుర్తింపులు పొందిందన్నారు.

# ఆహార ఏకాగ్రత



పని మీద ఏకాగ్రత కుదరటం లేదా? అయితే ఆహారం మీద ఓసారి దృష్టి సారించండి. కొన్నిపదార్థాలు, పానీయాలు మెదడు పనితీరును మెరుగు పరచి, ఏకాగ్రత పెరగటానికి తోడ్పడతాయి.

ఆహారం అనగానే ఎంతసేపూ బరువు తగ్గటం, శరీర సామర్థ్యం, గుండె ఆరోగ్యం, ఆయుష్షు వంటివే గుర్తుకొస్తాయి. కానీ మనం తీసుకునే ఆహారం ఒక్క శరీరం మీదే కాదు.. మెదడు, మనసు మీదా ప్రభావం చూపుతాయి. వయసు మీద పడుతున్నకొద్దీ శరీరంతో పాటు మెదడుకూ వృద్ధాప్యం వస్తుందన్నది కాదనలేని సత్యం. కానీ సరైన ఆహార పదార్థాలు తినటం ద్వారా అలసట, నిస్సత్తువ తగ్గించుకోవచ్చు. ఒత్తిడిని నియంత్రించుకోవచ్చు. ఇవన్నీ పరోక్షంగా మెదడుకు చురుదనం పెంచుతాయి. ఏకాగ్రత తగ్గకుండా చూస్తాయి.

కెఫీన్ అప్రమత్తం : తక్కువ సేపే ప్రభావం చూపినా కెఫీన్ ఎకాగ్రత పెరగటానికి బాగానే తోడ్పడుతుంది. అందుకేనేమో ఉదయం పూట కప్పు కాఫీ తాగితే ప్రాణం లేచి వస్తుంది. మగత, నిస్సత్తువ పారిపోతాయి. మనసు కుదురుగా పనిచేస్తుంది. జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. ఒక్క కాఫీలోనే కాదు, చాక్లెట్లు, శక్తినిచ్చే పానీయాల్లోనూ కెఫీన్ ఉంటుంది. అయితే దీని విషయంలో మితం పాటించటం మంచిది. మితిమీరితే లాభం కన్నా నష్టమే ఎక్కువ.

చక్కెర చురుకు : మెదడుకు శక్తినిచ్చేది చక్కెరే. ఇది టీ, కాఫీల్లో వాడుకునే మామూలు పంచదార కాదు. మనం తినే పిండి పదార్థాలు, చక్కెరల నుంచి పుట్టుకొచ్చే గ్లూకోజు. కాబట్టి ఏకాగ్రత కుదరనప్పుడు ఓ గ్లాసు పండ్ల రసం తాగి చూడండి. దీనిలోని సహజ చక్కెర మెదడుకు చురుదనం కలిగిస్తుంది. జ్ఞాపకశక్తి, ఆలోచనలు, మానసిక సామర్థ్యం ఇనుమడిస్తాయి. తీపి మరీ ఎక్కువైనా ప్రమాదమే. ముఖ్యంగా కేలరీలు తప్ప పోషకాలు లేని తీపి పానీయాలు మెదడు సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. చక్కెర కలిపి చేసే పానీయాల కన్నా పండ్లు తినటం, పండ్ల రసాలు తాగటం మేలు.

అనల్ప బలం : ఉదయం పూట తినే అల్పాహారం రోజంతా సాగే జీవక్రియలకు బీజం వేస్తుంది. ఇది శరీరానికి బలాన్ని చేకూర్చటమే కాకుండా స్వల్పకాల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరగటానికి తోడ్పడుతున్నట్టూ అధ్యయనాలు చెబుతున్నాయి. అల్పాహారం తిన్నవారు చదువుల్లో బాగా రాణిస్తున్నట్టు విద్యార్థులపై నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. అలాగని సుష్టుగా లాగిస్తే నిద్రమత్తుతో ఏకాగ్రత కొరవడే ప్రమాదముందనీ గుర్తించాలి.

చేపల చేవ కొవ్వుతో కూడిన చేపలు ఏకాగ్రత పెరగటానికి ఎంతగానో తోడ్పడతాయి. వీటిల్లో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు దండిగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యానికి చాలా కీలకం. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా ఉండే ఆహారం తినేవారికి డిమెన్షియా, పక్షవాతం, మేధోశక్తి క్షీణత తలెత్తే అవకాశం తక్కువని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ఇలాంటి కొవ్వులు జ్ఞాపకశక్తిని పెంచటంలో ముఖ్య భూమిక పోషిస్తాయి. అందుకే చురుకైన మెదడు కోసం వారానికి రెండు సార్లు చేపలు తినాలన్నది నిపుణుల సూచన.

గింజపప్పుల తోడు : విషయ గ్రహణ సామర్థ్యాన్ని పెంచే ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు బాదం, జీడిపప్పు వంటి గింజపప్పుల్లోనూ దండిగా ఉంటాయి. వీటితో రాగి, మాంగనీసు, సెలీనియం వంటి పోషకాలూ అదనంగా లభిస్తాయి. నాడులు సజావుగా పనిచేయటానికివి అత్యవసరం. గింజపప్పులతో మానసిక స్థితి మెరుగవుతున్నట్టూ కొన్ని అధ్యయనాల్లో తేలింది. ఇది ఏకాగ్రత ఇనుమడించటానికీ దోహదం చేస్తుంది. ఎప్పుడైనా అస్థిమితంగా అనిపిస్తే కాస్త బాదం పలుకులో, జీడిపప్పులో నోట్లో వేసుకొని చూడండి.

ముడిధాన్యం మురిపెం

ఒంట్లో ఏ అవయవమైనా.. ముఖ్యంగా గుండె, మెదడు పనితీరు రక్త ప్రసరణ మీదే ఆధారపడి ఉంటుంది. రక్త ప్రసరణ సాఫీగా సాగితే మెదడు చురుకుదనమూ పెరుగుతుంది. ఇందుకు పొట్టుతీయని ముడిధాన్యాలు ఎంతగానో తోడ్పడతాయి. వీటిల్లోని పీచు రక్తంలో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్తనాళాల్లో పూడికలు ఏర్పడకుండా కాపాడతాయి. ముడిధాన్యాల్లో పీచుతో పాటు విటమిన్ ఇ కూడా ఉంటుంది. ఇది మరో ప్రయోజనం.

గుడ్డు వెరీ గుడ్డు : గుడ్లలో కొలీన్ అనే పోషకం ఉంటుంది. ఇది కణస్థాయిలో తలెత్తే వాపు ప్రక్రియను తగ్గిస్తుంది. విషయ గ్రహణ సామర్థ్యం తగ్గకుండానూ కాపాడుతుంది. గుడ్లు రక్తంలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం మోతాదులనూ పెంచుతాయి. ఇది మెదడులో సెరటోనిన్ హార్మోన్ ఉత్పత్తి కావటానికి తోడ్పడుతుంది. సెరటోనిన్ మూలంగా మానసిక స్థితి మెరుగువుతుంది. దీంతో ఏకాగ్రత కూడా పెరుగుతుంది.

ఇతర జాగ్రత్తలూ.. : ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరగటానికి ఆహారంతో పాటు ఇతరత్రా కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవటం తప్పనిసరి.

కంటి నిండా నిద్రపోవాలి.

ఒంట్లో నీటిశాతం తగ్గకుండా చూసుకోవాలి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

ధ్యానం, ప్రాణాయామం వంటివి సాధన చేయాలి.

# అరికాళ్ల మంట పోయేదెలా?



సమస్య: నాకు 80 ఏళ్లు. నాలుగేళ్లుగా అరికాళ్ల మంటలతో బాధపడుతున్నా. మడమలు, వేళ్లు మొద్దుబారినట్టూ ఉంటున్నాయి. ఉదయం కన్నా సాయంత్రం వేళలో బాధ ఎక్కువగా ఉంటుంది. మధుమేహం లేదు. అరికాళ్ల మంట తగ్గటానికి తేలికైన పరిష్కారం తెలియజేయండి.

- డి.ప్రసాదరావు

సలహా: అరికాళ్ల మంటకు మూలం నాడులు దెబ్బతినటం. దీనికి కారణమేంటన్నది కచ్చితంగా తెలుసుకోవటం ముఖ్యం. సాధారణంగా మధుమేహంతో బాధపడేవారిలో నాడులు దెబ్బతినే అవకాశం ఎక్కువ. మీరు మధుమేహం లేదని అంటున్నారు కాబట్టి విటమిన్ బి12, థైరాయిడ్ లోపం వంటి ఇతరత్రా సమస్యలేవైనా ఉన్నాయేమో చూసుకోవాల్సి ఉంటుంది. వృద్ధాప్యంలో తిన్న ఆహారం సరిగా జీర్ణం కాదు. శరీరం పోషకాలను గ్రహించుకోలేదు. దీంతో విటమిన్ల లోపం తలెత్తుతుంది. ముఖ్యంగా వృద్ధుల్లో విటమిన్ బి12 లోపం ఎక్కువ. నాడులు సజావుగా ఉండటానికి, ఇవి సక్రమంగా పనిచేయటానికి విటమిన్ బి12 అత్యవసరం. ఇది లోపిస్తే నాడుల మీదుండే రక్షణ పొర దెబ్బతింటుంది. దీంతో నాడుల లోపలి భాగం పైకి తేలి.. కాళ్లలో తిమ్మిర్లు, మండినట్టు అనిపించటం, నడుస్తుంటే తూలటం వంటి ఇబ్బందులు పొడసూపుతాయి. కాబట్టి మీరు విటమిన్ బి12 మోతాదు పరీక్ష చేయించుకోవటం మంచిది. ఒకవేళ బి12 తక్కువుంటే మాత్రలు, ఇంజెక్షన్లు తీసుకోవాలి. థైరాయిడ్ సమస్యతోనూ అరికాళ్లలో మంటలు రావొచ్చు. థైరాయిడ్ హార్మోన్ లోపిస్తే ఒంట్లోంచి నీరు సరిగా బయటకు పోదు. దీంతో కణజాలాలు ఉబ్బుతాయి. ఫలితంగా నాడుల మీద ఒత్తిడి పడి దెబ్బతినే ప్రమాదముంది. అందువల్ల థైరాయిడ్ హార్మోన్ పరీక్ష చేయించుకోవాలి. ఇది తక్కువుంటే మందులు వాడుకోవాలి. దీంతో సమస్య కుదురుకుంటుంది. మీరు ఏవైనా మందులు వాడుతున్నారో తెలియజేయలేదు. కొన్ని మందులను దీర్ఘకాలంగా వాడుతున్నా అరికాళ్ల మంటలు తలెత్తొచ్చు. అలాగే కాళ్లలో స్పర్శ ఎలా ఉందన్నదీ చూడాల్సి ఉంటుంది. మీరు ఒకసారి డాక్టర్‌ను సంప్రదిస్తే తగు పరీక్షలు చేసి మందులు సూచిస్తారు.

# విటమిన్ సి అతిగా వద్దు



జలుబు లక్షణాలు కనిపించగానే కొందరు విటమిన్ సి మాత్రలను కొనుక్కొని వేసుకుంటుంటారు. ఇది జలుబు తగ్గటానికి తోడ్పడుతుందని చాలామంది నమ్మకం. మన శరీరానికి అవసరమైన ముఖ్య విటమిన్లలో విటమిన్ సి ఒకటి. నీటిలో కరిగే విటమిన్ల రకానికి చెందిన ఇది యాంటీ ఆక్సిడెంట్‌గానూ పనిచేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే విటమిన్ సి జలుబు వైరస్‌లను అడ్డుకుంటున్నట్టు కచ్చితంగా నిరూపణ కాలేదు. జలుబు తగ్గటంలో దీని ప్రభావం అంతంతేనని పరిశోధనలు చెబుతున్నాయి. సాధారణంగా మనం తినే ఆహారంతోనే ఇది లభిస్తుంది. రోజుకు 4-6 సార్లు పండ్లు, కూరగాయలు తింటే చాలు. రోజుకు మనకు 65-100 మిల్లీగ్రాముల విటమిన్ సి అవసరం. దీన్ని 2,000 మిల్లీగ్రాముల కన్నా ఎక్కువగా తీసుకుంటే వికారం, వాంతులు, విరేచనాలు, కిడ్నీలో రాళ్లు, ఛాతీలో మంట, కడుపునొప్పి వంటి దుష్ప్రభావాలు తలెత్తుతాయి.

# జగన్మాత మధుర మీనాక్షి





జగన్మాత మీనాక్షి వెలసిన క్షేత్రం తమిళనాడులోని మదురై. లయ కారకుడైన పరమేశ్వరుడు సుందరేశ్వరుడిగా ఇక్కడ నెలకొని వున్నారు. మీనాక్షి, సుందరేశ్వరుల ఆశీస్సులతో పునీతమైన మహాక్షేత్రమిది. ద్రవిడ వాఙ్మయానికి వేల సంవత్సరాలనుంచి మదురై క్షేత్రం కేంద్రంగా ఉంది.వైగై నది తీరంలోని ఈ క్షేత్రం నిత్యం వేలాదిమంది భక్తులతో సందడిగా ఉంటుంది. 2500 ఏళ్ల క్రితమే సుందరేశ్వర్ ఆలయం ( మీనాక్షి అమ్మవారి ఆలయం) నిర్మించారని చారిత్రక ఆనవాళ్లు తెలుపుతున్నాయి. ఈ గుడి ఆ కాలపు జీవనవిధానాన్ని ప్రతిబింబిస్తుంది. అద్భుతమైన శిల్ప, చిత్ర కళారీతులతో ఉన్న ఈ దేవాలయం తమిళ సంస్కృతికి చిహ్నం. దీని గురించి తమిళ సాహిత్యంలో పురాతన కాలం నుంచి ప్రస్తావిస్తున్నారు.

స్థల పురాణం ..

మదురై పాలకుడు మలయధ్వజ పాండ్య చేసిన ఘోర తపస్సుకు మెచ్చి పార్వతి దేవి చిన్న పాప రూపంలో భూమ్మీదకు వచ్చింది. ఆమెను పెళ్లాడటానికి శివుడు సుందరేశ్వరుడుగా అవతరించాడు. అమ్మవారు పెరిగి పెద్దదై ఆ నగరాన్ని పాలించసాగింది. విష్ణుమూర్తి తన చెల్లి పెళ్లి చేయడానికి వైకుంఠం నుంచి బయలు దేరుతాడు. అయితే సమయానికి రాలేకపోతాడు. స్థానిక దేవుడు పవలాకనైవాల్ పెరుమాళ్ ఈ వివాహం జరిపిస్తాడు. ఈ వివాహాన్నే ప్రతి ఏటా 'చిత్తిరై తిరువళ'గా వేడుకగా నిర్వహిస్తున్నారు.

తెలుగు నాయక రాజులతో పునర్ నిర్మాణం

శైవ తత్వశాస్త్రానికి చెందిన తిరుజ్ఞాన సంబన్‌దార్ ఈ ఆలయం గురించి ఏడవ శతాబ్దంలో పేర్కొన్నాడు. అనంతం ఖిల్జీ సేనాని దురాక్రమణదారుడు మాలిక్ కపూర్ దీన్ని కూల్చి వేయించినట్లు చెప్తారు. ఈ దాడిలో గుడికి సంబంధించిన ఆనవాళ్లన్నీ ధ్వంసమైపోయాయి. 16వ శతాబ్దంలో మదురై మొదటి నాయక రాజు విశ్వనాథనాయకుడు ఈ గుడి పునర్నిర్మాణానికి పూనుకున్నాడు. తరువాత తిరుమల నాయక రాజు దీని అభివృద్ధికి పెద్ద ఎత్తున ధన సహాయం చేశాడు.


గోపురాలే ప్రధాన ఆకర్షణ

ఈ ఆలయం నలుదిక్కులా నాలుగు ఎత్తైన రాజగోపురాలతో గంభీరంగా కనబడుతుంది. సుందరపాండ్యన్, పరాక్రమ పాండ్యన్‌లు 13,14 శతాబ్దాల్లో తూర్పు, పశ్చిమ గోపురాలను, 16వ శతాబ్దంలో శివ్వంది చెట్టియార్ దక్షిణ గోపురాన్ని కట్టించారని స్థల పురాణం. తూర్పు గోపురం సమీపంలో అష్టలక్ష్మీ మండపం ఉంటుంది. ఇక్కడ మొత్తం 16 గోపురాలు ఉన్నాయి. గుడి సంప్రదాయం ప్రకారం మొదట మీనాక్షీ అమ్మవారిని దర్శించుకోవాలి. కానీ ఇక్కడికి రావాలంటే తూర్పు వైపున ఉన్న అష్టలక్ష్మీ మంటపం ద్వారా ఆలయ ప్రవేశం చేయాలి. చూపరులను కట్టిపడేసే మరో అద్భుత నిర్మాణం స్వర్ణ కమల తటాకం. ఆలయ ప్రవేశ ద్వారంపై అమ్మవారి కల్యాణ ఘట్టాలు శిల్పాల రూపంలో చెక్కబడ్డాయి.

వేయిస్తంభాల మంటపం

ఈ మంటపాన్ని తిరునల్వేలిలోని పురాతన నెల్లయార్ దేవాలయం నమూనాలో నిర్మించారు. చెప్పుకోవడానికి వేయి స్తంభాలు అంటున్నా ఇక్కడ చెక్కినవి మొత్తం 985 మాత్రమే. దీన్ని భారతీయ పురావస్తుశాఖ వారు నిర్వహిస్తున్నారు. విశ్వనాథ నాయకుడి ప్రధాన మంత్రి అరియనాథ ముదలియార్ దీన్ని కట్టించారు. ప్రవేశ ద్వారానికి ఒక వైపు పంచ కల్యాణిపై కూర్చున్న ఈయన విగ్రహం దర్శనమిస్తుంది. ఈ మంటపానికి వెలుపల పశ్చిమాన ఉన్న స్తంభాలను తాకినప్పుడు ప్రతి స్తంభం ఒక ప్రత్యేక సంగీత స్వరాన్ని వినిపిస్తుంది. దీనికి దక్షిణాన ఉన్న కల్యాణ మంటపంలో ఏప్రిల్ నెలలో శివపార్వతుల కల్యాణం జరుగుతుంది.

పండుగలు..మీనాక్షి తిరుకల్యాణం ఈ ఆలయంలో జరిగే ముఖ్యమైన పండుగ. దీన్ని ఏటా ఏప్రిల్‌లో నిర్వహిస్తారు. రథోత్సవం, తెప్పోత్సవంతో పాటు పలు ఉత్సవాలు జరుపుతారు. అమ్మవారి కల్యాణం లాగే అవని మూలోత్సవం ఇక్కడ ప్రధానంగా నిర్వహించే పండుగ. పదిరోజుల పాటు జరిగే ఈ ఉత్సవాన్ని సుందరేశ్వరుడికి అంకితం చేశారు. ఆ వేడుక జరిగేటప్పుడు భక్తులకు ఆయన మహిమలను వర్ణిస్తారు. ఇక్కడ నవరాత్రి, శివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు.



ఎలా చేరుకోవచ్చు

తమిళనాడులోని మదురై నగరంలో ఆలయం ఉంది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల నుంచి మదురైకు రైలు సౌకర్యం ఉంది. చెన్నై నుంచి ఇక్కడికి ఏడు గంటల ప్రయాణం.

చెన్నై, మదురై మధ్య వైగై సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజూ నడుస్తుంది. మదురై విమానాశ్రయానికి చెన్నై, తిరుచ్చి, బెంగళూరు, కోయంబత్తూరు నుంచి రోజూ విమాన సర్వీసులు ఉన్నాయి. మదురైకు దేశంలోని ప్రధాన కేంద్రాల నుంచి రవాణా సౌకర్యాలు ఉన్నాయి.

# జాతీయ జెండా ఆవిష్కరణ వెనుక ఆసక్తికర అంశాలు



దేశాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసేందుకు ఎంతోమంది ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేశారు. వారందరినీ మువ్వెన్నెల జెండా ఒక్కతాటిపైకి తెచ్చింది. అలాంటి జెండా ఆవిష్కరణ వెనక ఎన్నో ఆసక్తికర అంశాలు ఉన్నాయి. మూడు రంగుల ఏర్పాటు నుంచి మధ్యలో అశోకుడి చక్రం ముద్రణ వరకు ఎన్నో విశేషాలు దాగి ఉన్నాయి. దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని ప్రతిబింబింపజేసే జెండాకు ప్రాణం పోసింది మన తెలుగువాడే. ఆయనే కృష్ణా జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య. స్వాతంత్ర్యం సాధించిన తర్వాత భారత ప్రభుత్వం తొలిసారిగా 1947, నవంబర్ 21న త్రివర్ణ జెండాతో కూడిన పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో 100 ఏళ్ల కిందట రూపుదిద్దుకున్న మువ్వన్నెల జెండా పుట్టుక, ఆవిష్కరణ, పింగళి వెంకయ్య కృషిపై ప్రత్యేక కథనం.

ఇప్పటి జాతీయ పతాకానికి మాతృక పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకమే. స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో కోట్లాది మందిని ఏకతాటిపైకి తెచ్చిన ఈ జెండా 1921లో ప్రాణం పోసుకుంది. అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ, ఇతర నాయకులు జాతీయ పతాకాలు రూపొందించినా.. అవి సామన్య ప్రజల్లో ఆదరణ పొందలేదు. కానీ, పింగళి రూపొందించిన ఈ పతాకమే జాతీయ ఉద్యమానికి దిక్సూచి అయ్యింది. నేటి భారత జాతికి హృదయ పతాకంగా నిలిచింది. ఒక జాతికి, ఆ జాతి నిర్వహించే ఉద్యమానికి పతాకం అవసరమన్న గొప్ప వాస్తవం తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్యకు 1906లోనే కలిగింది. దీనికి కారణం కోల్‌కతాలో 1906లో జరిగిన 22వ అఖిల భారత కాంగ్రెస్ మహాసభ, సభ ప్రారంభానికి ముందు బ్రిటిష్ వారి పతాకమైన యూనియన్ జాక్‌కు గౌరవ వందనం చేయాల్సి రావడం పింగళి వెంకయ్యను కలత పరిచింది. ఆ క్షణంలోనే మనకంటూ ప్రత్యేకంగా జాతీయ జెండా ఎందుకు ఉండకూడదనే ప్రశ్న ఆయన మనస్సులో మెదిలింది. ఆ సభలోనే ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వెంకయ్య ప్రతిభను గుర్తించిన పెద్దలు, ఆయన్ని కాంగ్రెస్ విషయ నిర్ణయ సమితి సభ్యుడిగా నియమించారు. ఆనాటి నుంచి జాతీయ జెండా ఎలా ఉండాలనే అంశాన్ని తన అభిమాన విషయంగా పెట్టుకొని దేశంలో ప్రచారం ప్రారంభించారు. 1913 నుంచి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై నాయకులందరితోనూ జాతీయ పతాక రూపకల్పనపై చర్చలు జరిపారు. జాతీయ జెండా ఆవశ్యకత వివరిస్తూ వెంకయ్య 1916లో 'భారత దేశానికి ఓ జాతీయ పతాకం' అనే ఓ ఆంగ్ల పుస్తకాన్ని సైతం రచించారు. మొదట 1916లో లఖ్‌నవూలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో పింగళి వెంకయ్య తయారు చేసిన జాతీయ జెండాను ఎగురవేశారు. 1919లో జలంధర్‌కు చెందిన లాలా హన్స్ రాజ్ పతాకంపై రాట్నం చిహ్నముంటే బాగుంటుందని సూచించగా.. గాంధీజీ అంగీకరించారు. ఆ తర్వాత 1921 మార్చి 31న విజయవాడలో ప్రస్తుతమున్న బాపూ మ్యూజియం, నాడు విక్టోరియా మహల్‌లో గాంధీజీ అధ్యక్షతన కాంగ్రెస్ కమిటీ సమావేశాలు జరిగాయి. అప్పటికే గాంధీ, పింగళి వెంకయ్య జాతీయ పతాకం రూపకల్పనపై పలుమార్లు చర్చించారు. ఈ సమావేశంలో వెంకయ్యకు జాతీయ పతాక రూపకల్పన బాధ్యతను బాపూజీ అప్పగించారు. ఆయన మూడు గంటల వ్యవధిలోనే జెండా నమూనాను తయారు చేసి గాంధీకి అప్పగించారు. ఎరుపు, ఆకుపచ్చరంగులతో పాటు చరఖా రాట్నం చిహ్నం అందులో ఉంది. అయితే ఆ తర్వాత జరిగిన మరో సమావేశంలో జాతీయ పతాకంలో మార్పులపై గాంధీ సూచనలు చేశారు. ఈ క్రమంలోనే ఎరుపు, ఆకుపచ్చ తెలుపురంగుల మధ్యలో రాట్నం గుర్తుతో జెండాను తయారు చేశారు. 1931లో కరాచీలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో కొందరు సభ్యులు పతాకంలోని రంగులపై అభ్యంతరం తెలిపారు. నెహ్రూ, భోగరాజు పట్టాభి సీతారామయ్య, తారాసింగ్, దత్తాత్రేయ బాలకృష్ణతో కూడిన కమిటీ కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో ఉన్న పతాకంపై రాట్నం ఉండేలా వెంకయ్య రూపొందించిన జెండాలో మార్పులు చేసింది. ఈ మార్పులను కాంగ్రెస్ జాతీయ మహాసభ ఆమోదించింది.

చిరస్మరణీయుడు : దేశ సార్వభౌమత్వాన్ని ఇనుమడింపజేసే జెండాను రూపొందించిన వెంకయ్య కృష్ణా జిల్లా మొవ్వ మండలం భట్లపెనుమర్రులో 1876 ఆగస్టు 2న హనుమంతరాయుడు, వెంకటరత్నమ్మ దంపతులకు జన్మించారు. చిన్నప్పటి నుంచి చురుకైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన వెంకయ్య.. దక్షిణాఫ్రికాలో మహాత్మాగాంధీని కలిశారు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దంపాటు నిలిచిందిఆయన చేతిలో ప్రాణం పోసుకున్న జెండా మాత్రం మన హృదయాల్లో ఎప్పటికీ నిలిచే ఉంటుంది.

# నగరంలో ప్లాస్టిక్ నిషేధం అమలు

## - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో ప్లాస్టిక్ నిషేధం కఠినంగా అమలు చేస్తున్నామని అందుకు సంబంధించి వ్యాపారస్తులు సైతం గుడ్డ సంచులను మాత్రమే వినియోగించే విధంగా వినియోగ దారులను ప్రోత్సహించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. ఈమేరకు జివిఎంసి 45వ వార్డు నరసింహ నగర్ రైతు బజారులో మంగళవారం వార్డు కార్పొరేటర్ కంపా హనోకుతో కలిసి జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ విస్తృత పర్యటన చేపట్టారు. కొంతమంది వ్యాపారస్తులు వద్ద ప్లాస్టిక్ సంచులను గుర్తించిన ఆయన ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరం అని సూచిస్తూ వారికి గుడ్డ సంచులను అందజేశారు. ప్రజలు స్వచ్ఛందంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు వివరిస్తూ జివిఎంసి అధికారులతో పాటుగా, సచివాలయ సిబ్బంది విస్తృత ప్రచారం చేపట్టారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం పై పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, నగరంలో ప్లాస్టిక్ బ్యాగులు పూర్తిగా కనుమరుగు అవుతున్నాయన్నారు. అందులో భాగంగా నిత్యం సచివాలయ సిబ్బందిని సమన్వయ పరుస్తూ ఎక్కడికక్కడ ప్లాస్టిక్ వినియోగంవల్ల కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇప్పటికే ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలు స్పంది స్తున్నారని చాలా ప్రాంతాల్లో ప్రజలు గుడ్డ సంచులను వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు.



నగరంలో ప్రతి ఒక్కరు వస్తువుల కొనుగోలుకు వస్త్ర సంచులే తీసుకువెళ్లాలన్నారు. అంతకు ముందు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పరిసరాల శుభ్రత, ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, అయిదవ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, సచివాలయ సిబ్బంది, మలేరియా సిబ్బంది, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ గోడ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన నగర మేయర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్-2లో వార్డు-12 నందు న్యూ శాంతి నగర్ కొండవాలు ప్రాంతంలో "గులాబ్ సైక్లోన్" కు కూలిన రక్షణ గోడను తిరిగి నిర్మించేందుకు విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, విఎంఆర్డిఏ చైర్మన్ అక్రమాని విజయ నిర్మలతో కలసి మంగళవారం శంఖుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ, ఈ రక్షణ గోడ నిర్మాణంనకు రూ.13.65 లక్షలు అంచనా వ్యయంతో తిరిగి నిర్మించడం జరుగుతుందన్నారు. కొండవాలు ప్రాంతాలలో రక్షణ గోడలు నిర్మించడం వలన అక్కడ నివాసితులకు రక్షణ కల్పించడమే కాకుండా సురక్షితమైన వాతవరణం కల్పించడం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో కొండ చరియలు విరిగిపడే అవకాశాలు ఉన్నందున కొండవాలు ప్రాంతాలలో ముందస్తుగా బధ్రత చర్యలు అధికారులు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఏ చైర్మన్ అక్రమాని విజయనిర్మల, 12వ వార్డు కార్పొరేటర్ అక్రమాని రోహిణి, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో జరుగుతున్న దోపిడీని ప్రధాని ఎందుకు ప్రశ్నించరు : అయ్యన్నపాత్రుడు



అనకాపల్లి : తన ఇంటి ప్రహరీని కక్షపూరితంగా కూల్చడంపై మాజీ మంత్రి, తెదేపా సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు వీడియో సందేశం ద్వారా స్పందించారు. తనకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించి, సంఘీభావం తెలిపి అండగా నిలిచిన వారికి ధన్యవాదాలు తెలిపారు. "ఈ ప్రభుత్వం చేసిన తప్పులన్నింటినీ ప్రశ్నించడం నా హక్కు. జగన్ వాటిని సరిదిద్దుకోవాలి తప్ప ప్రశ్నించిన వారందరిపై ఎన్ని కేసులు పెడతారు? ఐపీఎస్‌లు నిబంధనలు తెలియకుండా ఏ2 చెప్పాడని నా ఇంటి గోడను కూల్చివేస్తారా? ఆర్టీసీ ఛార్జీల పెంపు ద్వారా సామాన్యుడి నడ్డి విరిచారు. ప్రతి రోజూ 65లక్షల మంది ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణిస్తున్నారు. వారిపై ఎంత భారం పడుతుందో జగన్‌రెడ్డి ఎప్పుడైనా ఆలోచించారా? 3ఏళ్ల పాటు నీ చర్యలపై మాట్లాడడానికి భయపడిన జనం ఇప్పుడిప్పుడే బయటకు వచ్చి మాట్లాడటం ఆరంభించారు. తప్పులను సరిదిద్దుకో. అమ్మ ఒడితో మోసం చేశావు. ఆరోగ్యశ్రీలో మోసమే. నాడు-నేడు అవినీతి మయం. ప్రజలను అన్ని విధాలా తప్పుదోవ పట్టిస్తున్నారు" అని అయ్యన్న పాత్రుడు విమర్శించారు. "అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా వారం పాటు కార్యక్రమాలు చేయమంటే ఎక్కడ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం అంటూ మోసం చేశావు. వారికి మెడికల్ సేవల కోసం ప్రతి నెలా వసూలు చేస్తున్న మొత్తం నుంచి ఒక రూపాయి కూడా విడుదల చేయడంలేదు. ఉద్యోగుల పీఎఫ్ మళ్లింపు మాటేమిటి. పోయే కాలం వచ్చినప్పుడు ఎవరు ఏమి చెప్పినా వినరు. ప్రధాని సభకు స్థానిక ఎంపీ రాకుండా అడ్డుకున్న పరిస్థితి రాష్ట్రంలో ఉంది. భీమవరానికి స్థానిక ఎంపీ రాకుండా చేసిన పరిస్థితిని ప్రధాని అడ్డుకుని ఉంటే బాగుండేది. పక్క రాష్ట్రంలో భారీ దోపిడీ జరుగుతుంటే ప్రధాని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న దోపిడీని ఎందుకు ప్రశ్నించరు?

ఆంధ్రప్రదేశ్‌లో దోపిడీ జరుగుతుంటే ప్రధాని పట్టించుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర భాజపా నాయకులు ప్రధానికి ఏపీ పరిస్థితులను తెలియజేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా" అని అయ్యన్న తన వీడియో సందేశంలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఐఏఎస్ అధికారి పిల్లలు



విజయవాడ: ఐఏఎస్ అధికారి, ప్రస్తుత శాప్ ఎండీ ప్రభాకర్ రెడ్డి తన ఇద్దరు పిల్లలను విజయవాడలోని పడమట జిల్లా పరిషత్ పాఠశాలలో చేర్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం వల్ల తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేశామని ప్రభాకర్‌రెడ్డి సతీమణి లక్ష్మి అన్నారు. ఏపీ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. స్కూల్‌లో వసతులు, క్లాస్‌రూమ్‌లు, ప్లే గ్రౌండ్ అన్నీ చాలా బాగున్నాయన్నారు. గతంలో నెల్లూరు జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో కూడా వాళ్ల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. కాగా వేసవి సెలవుల అనంతరం ఏపీలో పాఠశాలలు మంగళవారం నుంచి పునః ప్రారంభమయ్యాయి. విజయవాడలో పడమట పాఠశాలలో గతేడాది నాలుగు వందల మందికి పైగా కొత్తగా విద్యార్థులు చేరగా.. ఈ ఏడాది కూడా దాదాపు 500 వందల మంది కొత్తగా చేరనున్నట్లు అధ్యాపకులు అంచనా వేస్తున్నారు.

# ఎంపీ రఘురామ కృష్ణరాజుపై హైదరాబాద్‌లో కేసు నమోదు



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లోని నర్సాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజుపై హైదరాబాద్‌లో కేసు నమోదైంది. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ సుభాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. రఘురామకృష్ణరాజుతో పాటు ఆయన కుమారుడు భరత్, సీర్పీఎఫ్ కానిస్టేబుల్ సందీప్, సీఆర్పీఎఫ్ ఏఎస్ఐ, రఘురామ పీఏ శాస్త్రిలను ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా చేర్చారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

## మూడో విడత జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ

## జిల్లాలో మొత్తం 1,01,370 మంది విద్యార్థులకు లబ్ది విద్యతోనే ఉజ్వల భవిత

## - జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్య పై దృష్టి సారించాలని సూచించారు. మంగళవారం మూడవ విడత జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమం పెందుర్తి మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగింది. తొలుత రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా ఆధోనిలో ప్రారంభించగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు తెరవకముందే అమ్మఒడి ని అందిస్తూ, విద్యాకానుక ద్వారా పాఠశాలల ప్రారంభానికి ముందు విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతోందన్నారు. ఈ విద్యాకానుక ద్వారా మూడు జతల ఏక రూప దుస్తులు, ఒక నాణ్యమైన స్కూలు బ్యాగు, స్కూల్ షూష్, రెండు జతల సాక్సులు, ఒక బెల్టు, బైలింగ్వల్ పాఠ్య పుస్తకాలు (ఇంగ్లీష్/తెలుగు), వర్క్ బుక్స్, నోట్ బుక్స్, డిక్షనరీ మొదలగు తొమ్మిది రకాల వస్తువులను విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 1,01,370 మంది విద్యార్థులకు ఈ కిట్లను అందించటం జరుగుతుందన్నారు. ఈ నెల 31 లోపు కిట్లను ప్రధానోపాధ్యాయులు ద్వారా పిల్లలకు పంపిణి పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు అన్ని పథకాలు అందాలని, వారు అభివృద్ధిలో ముందుకు దూసుకు పోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో అధిక శాతం మహిళలే లబ్ది చెందుతున్నారు అన్నారు.

పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడుల రూపురేఖలు మారిపోయాయి అన్నారు. ముఖ్యమంత్రి గారు పిల్లల చదువుకు ప్రథమ ప్రాధాన్యం కల్పిస్తున్నారని, దీని ద్వారా పిల్లలతో పాటు తల్లితండ్రులు కూడా వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. మధ్యానం భోజన పథకం కింద మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం అందించటం జరుగుతోందని, ప్రభుత్వం అందిస్తున్న మెనూ గురించి వివరించారు . పెందుర్తి నియోజకవర్గంలో నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృధి కొరకు 21కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్యం, వ్యవసాయంపై దృష్టిసారించారని, ముఖ్యంగా విద్యపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పేద ప్రజలు సైతం తమ పిల్లల్ని కార్పొరేట్ స్థాయిలో చదివేలా ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం ద్వారా తీర్చిదిద్దుతున్నదని అన్నారు. పాఠశాలలు తెరచేసరికి విద్యార్థులకు అవసరమైన మొత్తం సామాగ్రిని విద్యాకానుక ద్వారా ప్రభుత్వమే అందిస్తోందని, గోరుముద్ద ద్వారా నాణ్యమైన , పౌష్టికాహారాన్ని అందిస్తోందని అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అతిథులతో కలిసి పంపిణీ చేసారు. కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ ఎం.ఎల్. సి రఘువర్మ తో కలిసి పాఠశాల ఆవరణ లో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఎల్. సి రఘువర్మ , బాలల హక్కు కమిషన్ మెంబర్ సీతారాం, డిఈఓ చంద్రకళ, డీసీఎంఎస్ చైర్ పర్సన్ పల్ల చినతల్లి , కార్పొరేటర్ లు, జెడ్పీటిసి, ఎంపిపి, విద్యా శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com